జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 10, మే 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



విశాఖపట్నం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

## జైల్లో నన్ను చంపే కుట్ర చేశారు

# జగన్‌కు ఈసీ ఝులక్

- అడ్డం తిరిగిన జగన్ ఎలక్షన్ డ్రామా
- పథకాల పంపిణీకి ఈసీ నో
- ఎప్పుడో బటన్ నొక్కిన ఇప్పుడు డబ్బులు వేయడమేంటి?
- డిబిటికి వెంటనే డబ్బులు వేయాలని తెలీదా?
- జగన్ సర్కారుకు తలంటిన ఈసీ
- పారని జగన్ 'ఓటుకునోటు' పాచిక
- ఉత్తుత్తి బటన్లతో ప్రజలను మోసం చేస్తారా?
- ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్




(మార్తి సుబ్రహ్మణ్యం)

'నా అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలకు మేలు చేయాలన్న నా ప్రయత్నాన్ని ఈ కూటమి అడ్డుకుంటోంది. పేదలకు సంక్షేమాలు అందకుండా ఈసీతో కలసి కుట్ర చేస్తోంది. హద్దు లేకుండా అధికారులను మార్చేస్తోంది. అసలు ఎన్నికలు సక్రమంగా జరుగుతాయో లేవో అన్న అనుమానంగా ఉంది" అంటూ రక్తకన్నీరు నాగభూషణం కూడా.. ఆశ్చర్యపోయే స్థాయిలో హావభావాలు ప్రదర్శించి, అమాయకత్వం ఒలకబోసిన వైసీపీ అధినేత- ఏపీ సీఎం జగన్‌ది, అంతా డ్రామాయేనని ఎన్నికల సంఘం చెప్పకనే చెప్పింది.

వైసీపీ అధినేత-ఏపీ సీఎం జగన్ పోలింగ్ ముందు వేసిన 'ఓటుకునోటు' పాచిక పారలేదు. బటన్ నొక్కి పేదలకు పథకాలిస్తుంటే కూటమి అడ్డుకుంటోందని, గావుకేకలు పెడుతున్న జగన్‌కు ఎన్నికల సంఘం ఝులక్ ఇచ్చింది. పోలింగ్‌కు ముందు పథకాల పేరుతో డబ్బు బదిలీ చేసి, ఆ పేరుతో ఓట్లు కొల్లగొట్టాలన్న జగన్ కుట్రలను ఈసీ తిప్పికొట్టింది. దానితో సరిపెట్టకుండా.. ఆర్నెల్ల క్రితం బటన్లు నొక్కి ఇప్పవరకూ డబ్బులు వేయకుండా ఏం చేస్తున్నారు' అంటూ జగన్ సర్కారుకు తలంటు పోసింది.

ఆసరా, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ షాదీతోఫా, జగనన్న విద్యాదీవెన, రైతు పెట్టుబడి సాయం, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాలకు ఎన్నికలు ముగిసేవరకూ నిధులు విడుదల చేయకూడదని ఎన్నికల సంఘం ఉత్తర్వులిచ్చింది. దీనికి సంబంధించి సీఎస్ జవహర్‌రెడ్డి ఈసీకి రాసిన లేఖను చెత్తబుట్టలో పడేసింది. జగన్ సర్కారు అభ్యర్థనను త్రోసిపుచ్చిన ఈసీ.. సీఎస్ లేఖలోని కుట్రలను ప్రశ్నించడం విశేషం.

డిబీటీ నిధులు ఇప్పటిదాకా ఎందుకు వేయలేదు? వాటిని 24 గంటల నుంచి మిగతా..2లో



# మోదీ గురించి మాట్లాడే ధైర్యం జగన్‌కి ఉందా?

- బొత్సతో మోదీని తిట్టిస్తున్న జగన్‌కి నేరుగా విమర్శించే దమ్ము ఉందా?
- మే 13న ప్రజలు వైసీపీ ఫ్యాన్ కి ఉరి వెయ్యాలి
- ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స జగన్ కి తాకట్టు పెట్టారు
- జగన్ తప్పుడు ప్రచారం నమ్మెద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం
- పట్టాదారు పాసు పుస్తకాలపై ఉండాల్సింది జగన్ బొమ్మకాదు రాజముద్ర
- కూటమి అధికారంలోకి రాగానే హెూంగార్డుల జీతాలు పెంచుతా
- చీపురుపల్లికి పరిశ్రమలు తెస్తా...తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి మీ పొలాలకు నీళ్లిస్తా
- చీపురుపల్లి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**చీపురుపల్లి:** వైసీపీ అవినీతి, అరాచక, దోపిడి ప్రభుత్వానికి మే 13న ప్రజలు ఉరి వెయ్యాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం నాడు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మేం అధికారంలోకి రాగానే బాదుడు లేని సంక్షేమం అందిస్తాం, పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఉత్తరాంధ్రకు బొత్స ఏం చేశారు? విశాఖను సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు దోచుకుంటుంటే నోరు మెదపకుండా వాళ్లకు బొత్స ఊడిగం చేశారు.

ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టు పెట్టారు. ఉత్తరాంధ్ర పదవులన్నీ బొత్స కుటుంబానికే కావాలి. బొత్స సోదరుడు అప్పలనర్సయ్య గజపతి నగరం ఎమ్మెల్యే, మేనల్లుడు చిన్న శ్రీను జడ్పీ చైర్మన్, మరొక తమ్ముడు అప్పల నాయుడు నెల్లిమర్ల ఎమ్మెల్యే, బొత్స భార్య విశాఖ ఎంపీ ఉత్తరాంధ్రలో మిగతా..2లో



## భూములు గుంజిన వెంకట్రామిరెడ్డికి బుద్ధి చెప్పండి

- వందల కోట్లు ఇవ్వబట్టే ఆయనకు సీటు
- తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే కేసీఆర్ బస్సు యాత్ర
- ఓట్ల కోసం బీజేపీ దేవుళ్ల రాజకీయం
- ఇందిర హయాంలోనే మెదక్ పారిశ్రామికాభివృద్ధి
- పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో మగ్గిపోయింది
- నర్సాపూర్ జనజాతర సభలో రేవంత్‌రెడ్డి


2లో

## జగన్‌కు ఫోన్ లేదట.. హ్హా హ్హా హ్హా!

- ముందు ఫోన్ లేదన్న జగన్
- తర్వాత నా నెంబర్ నాకే తెలీదన్న జగనన్న
- సోషల్‌మీడియాలో భలే ట్రోలింగ్ బాసూ
- జగన్.. భలే భలే

2లో

"జగన్ భలే.. భలే.
జగనన్నకు ఫోన్ కూడా లేదంట..
ఉన్నా ఆయన నెంబరు ఆయనకే తెలియదంట"
ఇదీ.. ఇప్పుడు సోషల్‌మీడియాలో ట్రోలింగ్ అవుతూ, టపాకా యల్లా పేలుతున్న సెటైర్లు.


(2) My name is enrolled in 129, PULIVENDLA ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH (Name of the constituency and the state), at Serial No 1244 in Part No.138.

(3) My contact telephone number(s) is/are 9849904123 and my e-mail id is osd.ysrcp@gmail.com and my social media account(s) ~~(if any) is~~/are

(i) Twitter account: @ysjagan
(ii) Facebook: @ysjagan
(iii) Instagram: @ysjagan
(iv) Whatsapp channel: YS Jagan Mohan Reddy
(v) Youtube : @ysjaganmohanreddyofficial
(vi) Share chat: @ysjagan
(vii) Telegram: JaganSpeaks
(viii) Praja App: YS Jagan Mohan Reddy
(ix) KOO : @ysjagan

(4) Details of Permanent Account Number (PAN) and status of filing Income Tax return:

| Sl.No. | Names | Permanent Account Number (PAN) | The financial year for which the last Income Tax- returns has been filed | Total Income shown In Income Tax returns (in Rupees) for the last five Financial Years completed (as on 31st March) |
|---|---|---|---|---|
| 1. | Jagan Mohan Reddy Y.S. - Self | ABEPY9757H | 2022-2023 | 57,74,97,600 |
| | | | 2021-2022 | 62,29,86,888 |
| | | | 2020-2021 | 23,96,47,490 |
| | | | 2019-2020 | 60,04,09,861 |
| | | | 2018-2019 | 60,93,89,050 |
| 2. | Y.S Bharathi Reddy - Spouse | ABEPY9613J | 2022-2023 | 10,96,11,780 |
| | | | 2021-2022 | 8,79,79,700 |
| | | | 2020-2021 | 9,01,40,530 |
| | | | 2019-2020 | 11,03,11,748 |
| | | | 2018-2019 | 6,98,31,730 |
| 3. | HUF (If Candidate is Karta/Coparcener) | Not Applicable | Not Applicable | |






## హత్యలు చేయడానికి అధికారాన్ని వాడుతున్నారు

- న్యాయం వైపు ప్రజలు నిలబడాలి
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి

**పులివెందుల:** ఒక వైపు వైఎస్ బిడ్డ..మరోవైపు వివేకా హత్య నిందితుడు. హత్యలు చేయడానికి అధికారం వాడుకుంటున్నారు. ఇది అన్యాయం కాదా? అని పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రశ్నించారు. పులివెందుల నియోజకవర్గంలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. వివేకా కుమార్తె డాక్టర్ సునీత కూడా పాల్గొన్నారు. మిగతా..2లో

## కేసీఆర్ నీ పప్పులుడకవ్...



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

5లో

## డోన్‌లో 'కోట్ల'కు ధోకా లేనట్లే



3లో

## రెండు చోట్లా వైకాపాకు బొక్కే



ఉండి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు

5లో

## రాక్షస ప్రభుత్వాన్ని పారదోలండి!



9లో

## కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా!



9లో

## పదివేలిచ్చి.. నలభైవేలు గుంజి.. తెలివంటే జగన్‌దే!



4లో..

## బాక్సైట్ దోచుకుని భారతీ సిమెంట్స్‌కు తరలింపు



- మోడీ రోడ్ షో చూసి వైసీపీ గుండె పగిలింది
- ఓటు వేసిన గిరిజనులకు జగన్ కాటు వేశాడు
- గిరిజనులకు బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ రద్దు చేసిన దుర్మార్గుడు జగన్
- జనవరిలో నొక్కిన బటన్‌కు నేటికీ డబ్బులెందుకు జమకాలేదు?
- బటన్ నొక్కిన 24 గంటల్లో పడాల్సిన డబ్బులు ఎందుకు పడలేదు జగన్?
- కురుపాం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

4లో..

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 10, మే 2024


# మోదీ గురించి మాట్లాడే ధైర్యం జగన్‌కి ఉందా?

(మొదటిపేజీ తరువాయి..)

బొత్స కుటుంబం తప్ప ఇంక వేరే ఎవరూ సమర్థులు లేరా? బొత్స కుటుంబానికి సీట్లు ఇచ్చారని జగన్ ఉత్తరాంధ్రను దోచుకున్నా పట్టించుకోవడం లేదు.

మోదీ అవినీతి పరుడని బొత్స మాట్లాడుతున్నారు. మోదీ గురించి బొత్స కాదు.. ధైర్యం ఉంటే జగన్ మాట్లాడాలి. మరుసటి రోజు జగన్ ఎక్కడుంటారో చూడండి. బటన్ నొక్కి ప్రజలకు జగన్ ఇచ్చినది ఎంత.. జగన్ తిన్నదెంత? 5 ఏళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా? జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే..ఎప్పుడూ నిజం మాట్లాడరు. సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ, అన్నక్యాంటీన్, పండుగ కానుకలు, చంద్రన్న భీమా వంటి 100 సంక్షేమ పథకాలు అమలు చేశాం. కానీ జగన్ రూ. 10 ఇచ్చి రూ. 100 దోచుకుంటున్నారు. జగన్ మ్యానిఫెస్టోలో పాత అంశాలే పెట్టి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నాడు.

టీడీపీ హయాంలో ఒక్కసారి కరెంట్ చార్జీలు పెంచలేదు, నేడు 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. మద్య నిషేధంపై జవాబు చెప్పి జగన్ ఓటు అడగాలి. నాడు రూ. 60 ఉన్న క్వాటర్ నేడు రూ. 200 కి అమ్ముతున్నారు. ఈ డబ్బంతా జగన్ జేబులోకి వెళ్తున్నాయి. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? జగన్ కి ఓటడిగే అర్హత లేదు. జగన్ రెడ్డివి నకిలీ రత్నాలు. ప్రజల జీవితాలను మార్చేందుకే సూపర్ సిక్స్ తెచ్చాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు పెట్టింది నేనే. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీనే. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత నాది.

### మే 13న ప్రజలు వైసీపీ ఫ్యాన్‌కి ఉరి వేయాలి

మీ పట్టాధారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మేంటి? ఆ భూములేమైనా జగన్ తాత ఇచ్చాడా? వైసీపీ నేతలకు పిచ్చి పట్టింది, విచక్షణా మర్చిపోయారు. ఇప్పుడిచ్చిన పాసుపుస్తకాలన్నీ చింపి చెత్తబుట్టలో వేస్తాం, ఆ పుస్తకాలు రద్దు చేసి కూటమి అధికారంలోకి రాగానే రాజముద్రతో పాసుపుస్తకాలు జారీ చేస్తాం. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చారు, అది వస్తే మీ భూమి మీ పేరు మీద ఉండదు. 1 బీ, అడంగల్ ఏమీ ఉండదు. రికార్డులు తారు మారు చేసి తన వాళ్ల పేర్ల మీద రాసుకుంటారు. సెంటు భూమి అమ్మాలన్నా సైకో జగన్ అనుమతి కావాలి, అధికారంలోకి రాగానే ఈ చట్టం రద్దు చేస్తాం. ప్రజలు వైసీపీ ప్రభుత్వ ఉరి నుంచి బయట పడాలంటే మే 13 న జగన్ ఫ్యాన్ కి ఉరివేయాలి.

నేనొస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను వస్తే సంక్షేమ పథకాలు పెంచుతా, ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ప్రజల ఆదాయం పెంచుతాం. నేనొస్తే జగన్ మద్యం దోపిడి, ఇసుక దోపిడి, భూ కబ్జాలు, అక్రమ మైనింగ్ ఆగిపోతుంది అదే జగన్ బాధ.

ఓటు అనే వజ్రాయుధంతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలి. మాకేం అని ఓటు వెయ్యకుండా ఇంట్లో ఉండొద్దు, ఏ మాత్రం ఏమారినా తర్వాత గొడ్డలి మీ ఇంటికొస్తుంది. వివేకానందరెడ్డిని ఎలా చంపారో వివేకం సినిమాలో చూపించారు, ఆ సినిమా ప్రజలంతా చూడాలి. బాబాయిని గొడ్డలితో లేపేసి నారాసుర రక్త చరిత్ర అంటూ డ్రామాలాడారు, కోడికత్తి డ్రామా ఆడారు, నేడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. జగన్ ఎప్పుడైనా నిజాలు మాట్లాడారా? నిజం చెబితే



జగన్ కి తల వెయ్యి ముక్కలవుతుంది , అందుకే నిజాలు చెప్పడు. నేను అధికారంలకోకి రాగానే సూపర్ సిక్స్ అమలు చేస్తాం, పేదల్ని ఆర్థికంగా పైకి తెస్తాం.

బ్యాలెట్ ఓటింగ్ మొత్తం టీడీపీకే పడ్డాయి. పోలీసులు సైతం మనకే ఓట్లు వేశారు, ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ, పెండింగ్ బకాయిలన్నీ ఇస్తాం. హొంగార్డుల జీతం రూ. 9 వేల నుంచి రూ. 18 వేలకు పెంచింది నేనే. అధికారంలోకి వచ్చాక రూ. 25 వేలకు పెంచుతా. టీడీపీ,జనసేన బీజేపీ కార్యకర్తల జోలికొచ్చిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. ఖబడ్దార్.

తోటపల్లిని ప్రారంభించింది నేనే, దాన్ని పూర్తి చేసి చివరి భూములకు నీళ్లిస్తాం. పెర్రో అలాయస్ కూడా రివైజ్ చేసి వాళ్లకు న్యాయం చేస్తాం. ఈ ప్రాంతంలో పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆర్.ఈసీకి సమస్యను పరిష్కరిస్తాం. మళ్లీ సొసైటీగా చేస్తాం. పొత్తులో భాగంగా ఎచ్చెర్ల బీజేపీ ఇవ్వటంతో ఇక్కడ కళా వెంకట్రావుకు సీటిచ్చాం. కిమిడి నాగార్జున భవిష్యత్ నేను చూసుకుంటా. కళా వెంకట్రావును ఎమ్మెల్యేగా అప్పలనాయుడిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు.

# జగన్‌కు ఈసీ ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

48 గంటలలోగా వేయాలి కదా? 6 నెలల నుంచి బటన్లు నొక్కినా ఎందుకు బదిలీ చేయలేదు? మీకు అంతగా లబ్ధిదారులకు డబ్బు చెల్లించాలనుకుంటే, ఈనెల 13 తర్వాత చెల్లించండి అని ఘాటుగా వాతలు పెట్టడంతో జగన్ సర్కారు ఇరుకునపడాల్సి వచ్చింది. దానితో జగన్.. అక్కా చెల్లెమ్మలు, అవ్వాతాతలకు డ బ్బులు వేయకుండానే ఉత్తుత్తి బటన్లు నొక్కారన్న రహస్యం ఈసీ అక్షింతలతో బట్టబయలయింది. ఇది ఎన్నికల ముందు వైసీపీకి లబ్ధిదారుల ఓట్లను దూరం చేసేవే.

'ప్రభుత్వం స్క్రీనింగ్ కమిటీ ద్వారా సుమారు 14 వేల కోట్లకు పైగా పంపిణీకి వచ్చాయి. ఇవి చెల్లిస్తే ఎన్నికల ప్రక్రియలోని సైలెంట్ పిరియడ్‌కు విఘాతం కలుగుతుంది. దానితో లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ దెబ్బతింటుంద'ని ఎన్నికలసంఘం స్పష్టం చేసింది.

కాగా నా అక్క చెల్లెమ్మలు, అవ్వాతాతలు అని దీర్ఘాలు తీసి మాట్లాడే వైసీపీ అధినేత జగన్.. అసలు డబ్బులు వేయకుండానే ఉత్తుత్తి బటన్లు నొక్కి, వారిని మోసం చేసినట్లు ఈసీ జవాబుతో లబ్ధిదారులకు తెలిసిపోయింది. గత ఆరునెలల క్రితం జగన్ నొక్కిన బటన్లన్నీ ఉత్తుత్తివేనని, అసలు అందులో డబ్బులు లేకుండానే జగన్ బటన్లు నొక్కారన్న విషయాన్ని ఈసీ వెల్లడించడంతో, వైసీపీ పరిస్థితి తేలుకుట్టిన దొంగలా మారింది. ఇప్పటివరకూ ఈ విషయంలో కూటమిపై నిందలు వేసి, పేదల ఓట్లు కొల్లగొడదామనుకున్న జగన్ పథకం పారకపోవడంతో, వైసీపీ తలపట్టుకోవలసి వచ్చింది.

తాజా పరిణామాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న వైసీపీకి కొత్తగా, క్షమాపణ డిమాండ్లు అదనపు తలపోటుగా మారింది. ప్రజలను మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలన్న డిమాండుతో వైసీపీ తలపట్టుకుంటోంది. అసలు ఆరు నెలల క్రితం నొక్కిన బటన్లకు.. లబ్ధిదారుల ఖాతాలో డబ్బులే వేయకుండా, జగన్ మోసం చేశారంటూ విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. డబ్బులు వేయకుండా ఆ నిందలు కూటమిపై మోపి, ఓట్లు పొందాలన్న వైసీపీ కుట్రలు బట్టబయలవడం పోలింగ్‌కు ముందు ఆ పార్టీకి శరాఘాతంగా మారింది.

జగన్ నొక్కేది ఉత్తుత్తి బటన్లేనని మేం చాలాకాలం నుంచి చెబుతున్నామని, ఇప్పుడు ఈసీ కూడా అదే తేల్చిందని బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం వ్యాఖ్యానించారు. 'ఆరునెలల క్రితం బటన్లు నొక్కి ఇప్పటిదాకా డబ్బులు వేయకుండా గాడిదలు కాస్తున్నారా? అసలు డబ్బులు లేకుండా ఉత్తుత్తి బటన్లు నొక్కి ఎవరిని మోసం చేద్దామని? అంటే పోలింగు ముందు వాటిని విడుదల చేసి, ఆ పేరుతో ఓట్లు పొందాలన్నదే కదా మీ కుయుక్తి? పథకాలకు డబ్బులు విడుదల చేయకుండా, కూటమి పథకాలను అడ్డుకుంటుందన్న జగన్ డ్రామాను ఈసీ పసిగట్టింది. ఖాతాల్లో డబ్బులు వేయకుండా ప్రజలను మోసం చేసినందుకు, జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాల"ని నాగభూషణం డిమాండ్ చేశారు.

# భూములు గుంజిన వెంకట్రామిరెడ్డికి బుద్ధి చెప్పండి

**నర్సాపూర్, మహానాడు:**



ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జరిగిన నర్సాపూర్ జనజాతర బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మండుటెండల్లో, మంచు కొండల్లో పాదయాత్ర చేసిన నాయకుడు రాహుల్‌గాంధీకి స్వాగతం. దేశ చరిత్రలో మెదక్ పార్లమెంట్ స్థానానికి గొప్ప పేరుంది. 1980లో ఇందిరాగాంధీ బరిలోకి దిగి అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రధాని అయ్యారు. మెదక్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. మెదక్ పార్లమెంట్‌లో వేలాది పరిశ్రమలు వచ్చాయి. ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా ఉన్నప్పుడే మరణించారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ చేతిలో ఈ ప్రాంతం మగ్గిపోయింది. బలహీన వర్గాల బిడ్డ నీలం మధుకు మెదక్ అభ్యర్థిగా అధిష్టానం అవకాశం ఇచ్చింది. దుబ్బాక నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్‌రావు కేంద్రం నుంచి నిధులు తెస్తానని చెప్పి మోసం చేశాడు. మల్లన్నసాగర్‌లో వేలాది మంది రైతుల భూము లను ముంచింది బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి. మన భూములు గుంజుకుని ఆధిపత్యం చెలాయిస్తున్న వెంకట్రామిరెడ్డికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రాంతంపైన ఉంది. వెంకట్రామిరెడ్డి ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేయిస్తున్నారు. వందల కోట్లు ఇస్తున్నాడు కాబట్టే కేసీఆర్, హరీష్‌రావు కరీంనగర్ నుంచి వెంకట్రామిరెడ్డిని తెచ్చి నిలబెట్టారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడే లేడా? అని ప్రశ్నిం చారు. ఎస్సీ వర్గీకరణ కోసం, ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చడం కోసం, రిజర్వేషన్ల రద్దుపై కుట్రలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు నీలం మధును లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీకి ఎన్నికలప్పుడే రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ పండుగలు గుర్తుకు వస్తాయి. వారు మనకు సంప్రదాయాలు నేర్పుతున్నారు. ఓట్ల కోసం రాముడు, హనుమాన్‌ను వాడుకుంటున్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చూస్తుంటే తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే ఉందని ఎద్దేవా చేశారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుకు డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమని అన్నారు.



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

# హత్యలు చేయడానికి అధికారాన్ని వాడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కడప ఎన్నికల వైపు చూస్తుంది.

జగన్‌కు అధికారం ఇచ్చింది అవినాష్ రెడ్డిని కాపాడటానికే...రాష్ట్ర ప్రజల కోసం కాదు. 10 ఏళ్లు ఎంపీగా అవినాష్ ఉండి కడప స్టీల్ గురించి పట్టించుకోలేదు. ఒక్క ఉద్యమం చేయలేదు.

వైజాగ్ స్టీల్ ఎలానో...రాయలసీమకి కడప స్టీల్ అంత ప్రాధాన్యం ఉంది. న్యాయం వైపు నిలబడాలని కడప ప్రజలను కోరుతున్నాను.

### జైలులో ఉండే నాయకుడు అవసరమా: సునీత

వివేకాను దారుణంగా హత్య చేశారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్నాం. ఈ పోరాటంలో కోర్టు తీర్పు చాలా ఆలస్యం అవ్వొచ్చు. ప్రజా తీర్పు చాలా పెద్దది. ప్రజా తీర్పు కోసం షర్మిల ఎంపీగా పోటీ చేస్తుంది. న్యాయం వైపు షర్మిల నిలబడిరది. అవినాష్ రెడ్డి కనీసం ఓటు అడిగే పరిస్థితి లేదు. ఒపో మాపో జైలుకు పోతాడు. ఇలాంటి వాడికి ఓటు వేయడం అవసరమా? మనకు కడపలో ఉండే నాయకుడు కావాలి. జైల్లో ఉండే నాయకుడు అవసరం లేదు. షర్మిలను గెలిపించి వివేకా ఆత్మకు శాంతి కలిగించాలని కోరారు.

# జగన్‌కు ఫోన్ లేదట.. హ్హి హ్హి హ్హి!

(మార్తి సుబ్రహ్మణ్యం)

"జగన్ భలే.. భలే. జగనన్నకు ఫోన్ కూడా లేదంట.. ఉన్నా ఆయన నెంబరు ఆయనకే తెలియదంట" ఇదీ.. ఇప్పుడు సోషల్‌మీడియాలో ట్రోలింగ్ అవుతూ, టపాకాయల్లా పేలుతున్న సెటైర్లు. ఎన్నికల సందర్భంగా టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజనీకాంత్ సీఎం జగన్‌ను ఇంటర్వ్యూ చేశారు. దానిని కొన్ని లక్షల మంది వీక్షించారని, అదే చంద్రబాబునాయుడుతో ఏబీఎన్ చీఫ్ రాధాకృష్ణ చేసిన ఇంటర్వ్యూని, ఎవరూ చూడలేదని వైసీపీ సోషల్‌మీడియా సైనికులు ప్రచారం చేశారనుకోండి. అది వేరే విషయం.



సరే.. జగనన్నను ఇంటర్వ్యూ చేసిన రజనీకాంత్... చెల్లెళ్లు రోజూ జగనన్నకు సంధిస్తున్న నవ ప్రశ్నలు, వివేకా హత్య ఎపిసోడ్‌లో ముందు గుండెపోటు, తర్వాత గొడ్డలి పోటు అని సొంత చానెల్‌లో ప్రసారం చేయడానికి కారణాలు, చెల్లి షర్మిల అఫిడవిట్‌లో చెప్పినట్లు ఆమెకు 86 కోట్ల అప్పు ఇచ్చింది నిజమేనా? గతంలో మాదిరిగా తల్లి విజయమ్మ తన పార్టీకి ప్రచారం చేయకుండా అమెరికాకు వెళ్లిన కారణాలు, చెల్లి కొడుకు పెళ్లికి వెళ్లని కారణాలు, తిరుమల సహా దేవాలయాలకు సతీసమేతంగా వెళ్లకపోవడానికి కారణాలు, మోదీ నేరుగా జగన్‌పై చేస్తున్న ఆరోపణలకు సమాధానం ఆయన ఇవ్వకుండా, మంత్రులతో తిట్టించడానికి కారణాలు ప్రశ్నిస్తారని వీక్షకులు ఆశించారు.

పనిలో పనిగా సీబీఐ కోర్టుకు జగనన్న హాజరు కాకపోవడానికి కారణాలు, మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లు పెట్టకపోవడానికి కారణాలు, ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జే మద్యం బ్రాండ్లు, కేవలం ఏపీలోనే దొరకడానికి కారణాలు.. ఆరు నెలల క్రితం బటన్ నొక్కితే ఇప్పటిదాకా డబ్బులు వేయకపోవడానికి కారణాలు.. దేశంలోనే ఏపీలో రోడ్లు బ్రహ్మాండంగా ఉండటానికి కారణాలు, ఉద్యోగులకు ఇచ్చిన సీపీఎస్ రద్దు హామీ అమలు.. మోదీ–అమిత్‌షాని విమర్శించకుండా, రాష్ట్ర బీజేపీ నేతలపై విమర్శలకు పరిమితం కావడానికి కారణాలు.. ఇలా గత ఐదేళ్ల నుంచి జనం మనసులోని సందేహాలను రజనీకాంత్, సీఎం జగనన్నను ప్రశ్నిస్తారనుకున్నారు. కానీ సీఎం జగనన్నను.. రజనీకాంత్ అంత ఇబ్బంది పెట్టదలచుకోలేక, మొహమాటంతో వదిలేసినట్లుంది. మనం కూడా దాన్నలా వదిలేద్దాం.

దాన్నలా పక్కనపెడితే.. రజనీకాంత్ అడిగిన ఒక ప్రశ్న మాత్రం సోషల్‌మీడియాలో కథాకళి, భరతనాట్యం, కూచిపూడి, మోహినీ యాట్టం, లావణి, ఒడిస్సీలా నృత్యం చేస్తోంది. అది జగన్ ఫోన్ యవ్వారం.

" మీకు ఫోన్ ఉందా? మీరెప్పుడూ ఫోన్ వాడుతున్నట్లు చూడలేద'న్న రజనీకాంత్ ప్రశ్నకు..

జగనన్న ఇచ్చిన సమాధానం సోషల్‌మీడియాలో సెటైర్లు, సీమటపాకాయ్‌లా పేలిపోతున్నాయి.

**మీరు ఫోను వాడతారా? లేదా?**

**– నా దగ్గర ఫోను లేదు.**

**ఫోన్ లేదు. నెంబరు కూడా లేదా?**

**– నా నెంబరు నాకే తెలియదు**

ఇదీ జగనన్న రజనీకాంత్‌కు ఇచ్చిన జవాబు.

అసలు ఫోన్ లేని వారికి నెంబర్ ఎలా ఉంటుంది? జగనన్న కోసం కాసేపు ఉండదనుకోంది. మరి ఫోన్ లేకపోతే, తన నెంబరు తనకే తెలియదనడం ఏమిటి? అంటే ఫోను ఉన్నట్లే కదా అన్నది బుద్ధిజీవుల ప్రశ్న.

ఇక దానిపై సోషల్‌మీడియాలో ఒకటే సెటైర్ల వర్షం. ఫోను నాదే. కానీ నెంబరు నాది కాదు.. నెంబరు తెలియదు గానీ ఆ ఫోను నాదే.. అసలు ఫోను లేనోడికి నెంబరు ఎలా గుర్తుంటుంది.. ఉన్నా మర్చిపోయింటాడులేప్పా.. అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల సమయంలో, జగనన్నకు మేలు చేయబోయిన సదర చానెల్.. పాపం ఆయనను సోషల్‌మీడియాలో బోనులో పంపించి నట్లయిందన్నది సీనియర్ జర్నలిస్టుల ఉవాచ.

కాసేపు దాన్ని కూడా పక్కనపెడితే... సహజంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ చిరునామాతోపాటు, ఫోన్ నెంబరు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే కమ్యూనికేషన్ కోసం. ఆ ప్రకారంగా జగనన్న ఇటీవల సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన కాంటాక్టు నెంబర్ 9849904123గా పేర్కొన్నారు. మరి ఇప్పుడు జగనన్న టీవీ9 ఇంటర్వ్యూలో చెప్పినట్లు, అఫిడవిట్‌లో ఫోన్ నెంబరు ఇచ్చారా? లేదా? అన్న కొత్త సందేహం తెరపైకొచ్చింది. దానిని ఆయన వాడినా–వాడకపోయినా, నెంబరు మాత్రం స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని బహుశా జగన్.. తన ఫోను నెంబరు మాదిరిగానే మర్చిపోయినట్లున్నారన్నది బుద్ధిజీవుల వ్యాఖ్య.

సరే.. తనకు ఫోన్ లేదని జగన్ చెప్పడం నేరం–ఘోరమేమీకాదు. దివంగత సీఎం రోశయ్య లాంటి వారికి ఫోన్లు ఉన్నా, వాటిని వాడటం ఎలాగో తెలియదు. అలాంటి వాళ్లు చాలామంది ఉండవచ్చు. అందులో తప్పేమీ కాదు. అది ఆక్షేపణీయమూ కాదు. ఇప్పుడు జగన్‌కు ఉన్న ఫోను ఆయన నేరుగా వాడకపోవచ్చు. దానిని ఆయన ఓఎస్డీ వాడవచ్చు. అది కూడా తప్పేమీ కాదు. కానీ అఫిడవిట్‌లో తానే స్వయంగా ఇచ్చిన, తన ఫోన్ నెంబరు తనకు తెలియదనడమే వింత. నిజానికి ఎవరైనా 'గూగూల్ మాత'ను అడిగితే, ఎన్నికల అఫిడవిట్ కథ మొత్తం చెబుతుంది. ఆ ప్రకారం జగనన్నకు ఫోన్ ఉందా? లేదా? అని తెలుసుకోవడం నిమిషం పని. అదే వేరే విషయం!

ఏది ఏమైనా వైసీపీ సోషల్‌మీడియా సైనికులు ప్రచారం చేస్తున్నట్లు.. టీవీలో సీనియర్ జర్నలిస్టు రజనీకాంత్ సీఎం జగన్‌తో చేసిన ఇంటర్వ్యూను, లక్షలమంది చూసినప్పటికీ.. అందులో ఫోన్‌కు సంబంధించిన ప్రశ్నను మాత్రం, 'అంతకుమించి'.. అంతకంటే ఎక్కువమందికి ఆయన అమాయకత్వాన్ని చేర్చి, పుణ్యం కట్టుకున్న ఘనత కూడా ఆ చానెల్ సాధించినట్లుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 10, మే 2024


# డోన్‌లో 'కోట్ల'కు ఢోకా లేనట్లే

- బుగ్గనపై సర్వత్రా వ్యతిరేకత
- అప్పుల మంత్రి పేరుతో అప్రతిష్ఠ
- డోన్‌లో కన్నా ఢిల్లీలోనే ఎక్కువ మకాం
- సర్వత్రా 'పానీ'పట్టు యుద్ధాలే
- మంచినీటి సమస్యతో 'ఫ్యాను'కు కష్టకాలం
- బుగ్గనను విడిచి కోట్ల వెంట నడుస్తున్న అనుచరులు
- కోట్ల ఇమేజ్ ముందు బుగ్గన వెలవెల

**కర్నూలు:**
కేంద్రమాజీ మంత్రి, డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి ఆయన నిజాయితీ, నిరాడంబరతే గెలుపు సోపానమవుతోంది. ఆయనకున్న మిస్టర్ క్లీన్ ఇమేజ్, తండ్రి కోట్ల విజయభాస్కరరెడ్డికి చిరస్థాయిగా నిలిచిపోయిన కీర్తి ప్రతిష్ఠలు, కష్టాల్లో ఆదుకునే నైజం, ఇప్పుడు డోన్‌లో టీడీపీ విజయానికి కారణమవుతోంది. రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అర్థ-అంగబలంలో ముందున్నప్పటికీ, కోట్ల చాలా నిరాడంబరంగా చేస్తున్న ప్రచారం, ప్రజలు ఆయన వైపు మొగ్గేలా చేస్తోంది.

కోట్ల కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఫలాలు ఇంకా ప్రజల కళ్లెదుటే కనిపిస్తున్నాయి. అవినీతికి దూరంగా.. అభివృద్ధికి దగ్గరగా ఉండే కోట్లకు, ఎన్నికల ప్రచారంలో భార్య సుజాతమ్మ కొండంత అండ. ప్రచారంలో యావత్ కుటుంబ సభ్యులంతా ఎన్నికల క్షేత్రంలో దిగారు. కోట్ల స్వతహాగా మృదుస్వభావి అయితే, సుజాతకు ఫైర్‌బ్రాండ్‌గా పేరుంది. నమ్ముకున్న కార్యకర్తల కోసం ఏమైనా చేసే వారి దూకుడే, కోట్లను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపేందుకు కారణమయింది.

బుగ్గన పేరుకు ఆర్థిక మంత్రి అయినప్పటికీ, ఆయన డోన్‌లో కంటే అప్పుల కోసం ఢిల్లీలోనే ఎక్కువకాలం గడుపుతున్న వైనం ప్రజలకు నచ్చడం లేదు. బుగ్గన పుణ్యాన డోన్‌కు అప్పులమంత్రి నియోజకవర్గం అన్న చెడ్డపేరు వచ్చిందని ప్రజలు మండిపడుతున్న పరిస్థితి. ఆర్థికమంత్రిగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా 'పానీ'పట్టు యుద్ధాలు, మంచినీటి సమస్య బుగ్గనకు మైనస్ పాయింట్‌గా మారింది. పైగా నియోజకవర్గంలో పనులన్నీ ఆయన అనుచరులకే కట్టబెట్టడం, రౌడీఇజం పెచ్చరిల్లడం, స్వయంగా బుగ్గన అందుబాటులో లేకపోవడం వంటి కారణాలు ఫ్యానుకు చెమటలు పట్టిస్తున్నాయి. ప్రధానంగా బుగ్గన మద్దతుదారులైన ముఖ్య నేతలంతా కోట్లకు జై కొట్టడం కూడా వైసీపీకి మైనస్ పాయింటుగా మారాయి.

**బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ప్రతికూల అంశాలు ఇవే..**

- కార్యకర్తలకు, నాయకులకే కాకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో లేకపోవటం
- రిజర్వేషన్లను మార్చి డోన్, బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ పదవులను అమ్ముకున్నారన్న ఆరోపణలు
- డోన్‌లో విచ్చలవిడిగా సాగుతున్న భూకబ్జాలు, ఇసుక దోపిడీ, మట్కా, మద్యం, గంజాయి వ్యాపారాలకు మంత్రి అండదండలు ఉన్నాయన్న విమర్శలు



- అభివృద్ధి పనుల కాంట్రాక్టు పనులన్నీ కమీషన్ ఇచ్చిన వారికే కట్టబెట్టడుతున్నారని సొంత వర్గం వారే ప్రచారం చేయడం... నాణ్యత లేకపోయినా బిల్లులు ఇచ్చారన్న ఆరోపణలు
- అభివృద్ధి పనుల వెనుక స్వార్థ ప్రయోజనాలు, భారీగా చేతులు మారిన కమీషన్లు
- కొన్ని భవనాలు అభివృద్ధి కింద చూపి గొంతెండుతున్న ప్రజలకు తాగునీరు ఇవ్వకపోవడం
- నియోజకవర్గంలో వివాదాలు ఉన్న భూములు, ఇతర ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్న వారి భూములు, విలువ ఉన్న ఇంటి స్థలాలను మంత్రి అనుచరులు కబ్జాలు చేశారన్న అభిప్రాయం బలంగా ఉండటం
- ఉపాధి పనుల్లో బినామీల చేతివాటంతో పేదలకు లబ్ధి చేకూర్చలేదన్న చర్చ
- బేతంచర్ల, డోన్ ప్రాంతాల్లో మైనింగ్ వ్యాపారులపై దాడులు చేయించడం ద్వారా వాటి మూసివేతకు కారణమై వేలాది మంది కార్మికులకు ఉపాధి లేకుండా చేశారన్న ఆగ్రహం
- బేతంచెర్లలో 1956లో తన పూర్వీకులు సేకరించి విద్యా దానం ఎయిడెడ్ స్కూలు ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన 13 ఎకరాల భూమి, భవనాలను తిరిగి మంత్రి బుగ్గన వెనక్కి తీసుకోవడం వల్ల పేద విద్యార్థు లకు విద్యను దూరం చేశారన్న విమర్శ
- మంత్రి మైనింగ్ ప్రాంతానికి దారి కోసం పేదల భూములు లాక్కోవడం
- సిమెంట్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసి స్థానిక కార్మికుల కడుపు కొట్టి బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల నుంచి కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వడం.

# సుజనా గెలుపు కోసం.. 108 కొబ్బరి కాయలు కొట్టారు

**విజయవాడ,మహానాడు:**
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా) చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం క్రింద ఘా ట్ రోడ్డు ప్రారంభం లో బీజేపీ నేతలుకొబ్బరికాయలు కొట్టారు. బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. తొలుత అమ్మవారికి పూజా కార్యక్రమం చేసిన పోతిన తన కార్యకర్తలతో కలిసి 108 కొబ్బరికాయలు కొట్టి సుజనాచౌదరి గెలవాలని అమ్మవారిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతిన బేసికంటేశ్వరుడు, పోతిన అచ్యుతరావు, పోతిన అవినాష్, పి రాము, పి హరికృష్ణ, జనసేన నాయకులు అడపా ప్రతాప్, రేఖపల్లి శ్రీను,



పి శ్రీకాంత్, బి గిరీష్, ఆర్ కె, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి గెలుపు చారిత్రక అవసరం

- పశ్చిమ ప్రజల కలలను నిజం చేస్తా
- బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు**
విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టి కొండ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. సితార వద్ద ఎన్ కన్వెన్షన్ హాల్ లో గురువారం డివిజన్ ఇన్ చార్జ్‌లు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్ లోని ఏరియా కన్వీనర్లు బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. బీజేపీ-టీడీపీ-




జనసేన నాయకులు కార్యకర్తలు ఐక్యంగా కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని మరోసారి స్పష్టం చేశారు. అయిదేళ్లుగా



నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశారో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. కార్పొరేటర్ గా డివిజన్ అభివృద్ధిని విస్మరించిన వ్యక్తి ఎమ్మెల్యేగా పోటీ చేయడం సిగ్గుచేటు అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు తన పేరు చిరస్థాయిగా నిలిచి పోయేలా పశ్చిమాన్ని అభివృద్ధి చేస్తానని రోల్ మోడల్‌గా నిలబెడతానని హామీ ఇచ్చారు.

కార్యకర్తల సంక్షేమ లక్ష్యంగా ఆరోగ్య సురక్ష బీమా పథకాన్ని ప్రవేశపెడతానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ సత్తార్, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ ముదిరాజ్ శివాజీ, టీడీపీ డివిజన్ సెక్రటరీ వల్లభనేని ప్రసన్నలక్ష్మి, జనసేన డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, జనసేన నాయకులు తిరుపతి సురేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# మూడు రోజులు వైన్స్ బంద్

**మహానాడు:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.



# వైసీపీకి సుజనా ఫినిషింగ్ టచ్

- బీజేపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్
- కాషాయ కండువా కప్పుకున్న బుల్లా

**విజయవాడ,మహానాడు:**
విజయవాడ పశ్చిమలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. సుజనా చౌదరికి మద్దతుగా వైసీపీ 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్ బీజేపీలో చేరారు. వైసీపీ సీనియర్ నేత అయిన బుల్లా విజయ్ కుమార్ వందలాది మంది అనుచరులతో బీజేపీలో చేరారు. ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి రావాలని, ఆ స్థాయి గల నాయకుడు విజయ్ కుమార్ అని సుజనా చౌదరి అన్నారు.

దళిత వర్గానికి చెందిన విజయ్ కుమార్ వంటి నాయకులు బీజేపీలో చేరడం మరింత బలం చేకూరుస్తుందనే నమ్మకం తమకుందని అన్నారు. ఓటర్లు 13వ తేదీ ఉదయం ఆరు గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, 75శాతానికిపైగా పోలింగ్ జరిగేలా ఓట్లేయాలని ప్రజలను సుజనా కోరారు.

**వైసీపీ నేతల తాట తీస్తా-విజయ్ కుమార్**

సీనియర్లకు వైసీపీలో గుర్తింపు లేదని విజయ్ కుమార్ ఆరోపించారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ఉన్న తాను ఎన్నో అవమానాలను భరించానని చెప్పారు. వైసీపీకి రాజీనామా చేసిన



తనపై ఎవరైనా తనపై అవాకులు చవాకులు పేలితే తాట తీస్తానని విజయ్ కుమార్ వైసీపీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు.

ఈ చేరిక నియోజక వర్గానికి నూతన అధ్యాయాన్ని సృష్టిస్తుందనే నమ్మకం తమకు ఉందని టీడీపీ ఏపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పైలా సోమినాయుడు. బొమ్మసాని సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, యేదుపాటి రామయ్య, రజనీ, మోబిన్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ లండన్ పారిపోతాడు

- అధికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసీపీ రౌడీ మూకలు బరితెగిస్తున్నారు
- జగన్ అండతో రెచ్చిపోతున్న వైసీపీ గూండాల పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

**మంగళగిరి,మహానాడు:**
అధికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసీపీ రౌడీ మూకలు బరితెగిస్తున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఈనాడు కంట్రిబ్యూటర్ రమేశ్? పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అధికారం నుంచి దిగిపోయే వరకు వైసీపీ రౌడీ మూకలు ప్రజలు, మీడియాపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూనే ఉన్నారు. రమేష్ పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. జర్నలిస్టులపై దాడులు చేసిన వారినే వదలే ప్రసక్తే లేదు. పోలింగ్ ముగిసిన సాయంత్రానికే జగన్ లండన్ పారిపోతాడు. జగన్ అండతో



రెచ్చిపోతున్న వైసీపీ గూండాల పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి. కూటమి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల భద్రతకు చర్యలు తీసుకుంటాం.



# ఆసిఫ్.. నాలుక కోస్తాం

- ఆసిఫ్..ముస్లిం లకు ఏం చేసావ్?
- పేకాట ఆడేవాడు... కార్పొరేటర్‌కే తక్కువ
- సుజనా గెలుపునకు ముస్లిం సమాజం కట్టుబడి వుంది
- ఆసిఫ్‌కు మైనారిటీ నేతల వార్నింగ్

**విజయవాడ, మహానాడు:**
విజయవాడ పశ్చిమ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి గెలుపునకు ముస్లిం సమాజం కట్టుబడి ఉందని, భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు అందరూ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని టీడీపీ ఏపీ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లా తెలిపారు. భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఫతవుల్లా మీడియాతో గురువారం మాట్లాడారు.

మహిళలతో సహా భారీగా ముస్లిం నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రలోభాలకు లోనైన కొందరు ఆసిఫ్ ను భుజాన వేసుకుని మాట్లాడుతున్నారని అన్నారు. కార్పొరేటర్ గా ఉన్నపుడు ముస్లిం లకు ఆసిఫ్ ఏం చేశారని, మైనారిటీ కార్పొరేసన్ చైర్మన్‌గా ఉన్నపుడు ఎవరికైనా రుణాలు ఇప్పించారా అని ఫతావుల్లా ప్రశ్నించారు. బుగ్గ కారు, రెమ్యూనరేషన్ కోసమే చైర్మన్ పదవి తీసుకున్నారని ఆరోపించారు.ఎన్నికల్లో కులాల మతాల ప్రస్తావన తీసుకు రావడం ఆసిఫ్ కు తగదని అన్నారు. పశ్చిమానికి సుజనాను, ఎంపీ అభ్యర్థిగా చిన్నిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామనీ ఫతావుల్లా అన్నారు.

**నాలుక కోస్తాం**

సుజనా చౌదరి, కేశినేని చిన్ని గురించి నోరు జారి మాట్లాడితే ఆసిఫ్ నాలుక కోస్తామనీ మైనారిటీ నాయకురాలు ఆషా హెచ్చరించారు. పేకాటలతో కాలం గడిపే ఆసిఫ్ ఎమ్మెల్యేకి తక్కువ కార్పొరేటర్‌కి తక్కువ అని ఆషా ఎద్దేవా చేశారు. వెస్ట్‌లో సుజనాను 50వేల ఓట్ల మెజారిటీతో, చిన్నిని మూడు లక్షల మెజారిటీతో గెలిపించుకుంటామని ఆషా ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో షేక్ బడే సాహెబ్, ఎండీ మోదీన్, ఎండీ నజీబ్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఫక్రుద్దీన్, షేక్ జాన్ బాషా, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- ఎన్నికల ప్రధానాధికారికి విశ్వహిందూ పరిషత్ ఫిర్యాదు

**హైదరాబాద్, మహానాడు:**
ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి...శ్రీరామచంద్రుడు, సీతమ్మపై చేసిన వ్యాఖ్యలను విశ్వహిందూ పరిషత్ తప్పుపడుతోంది. అక్షింతలు అయోధ్య నుంచి వచ్చినవి కాదని, అవి బియ్యంతో తయారుచేసి పంచారని ఆరోపించడాన్ని వ్యతిరేకించింది. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన రేవం త్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎన్నికల అధికారి వికాస్ రాజుకు వీహెచ్‌పీ నేతలు ఫిర్యాదు చేశారు. గతంలో కేసీఆర్, కేటీఆర్ శ్రీరామ్ అంటే ఉద్యోగం వస్తుందా? పొలాలకు నీరు వస్తాయా? అంటూ వ్యంగంగా ఎగతాళి చేశారని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ కూడా విచక్షణ కోల్పోయి హిందుత్వంపై దూషణలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, సహకార్యదర్శి రావినూతల శశిధర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, ధర్మప్రసార్ ప్రాంత సహ ప్రముఖ్ సుభాష్ చందర్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు పాల్గొన్నారు.

4

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024

## పదివేలిచ్చి.. నలభైవేలు గుంజి..

# తెలివంటే జగన్‌దే!

- గతంలో ఒక పేదవాడి కుటుంబ ఖర్చు పదివేలు
- జగన్ జమానాలో అది ఇరవైవేలు దాటింది
- జగన్ నాలుగున్నరేళ్ల పాలనపై భగ్గుమంటున్న జనం
- సంక్షేమం కాదు బాబోయ్ సంక్షోభం అంటున్న ప్రజలు
- ఇచ్చేది బెత్తెడు తీసుకునేది బారెడు అంటూ గగ్గోలు

(సువర్ణరాజు)

ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లయిందిమరి కొద్ది నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

ఇలాంటి కీలక తరుణంలో వైసిపి పాలన గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? జగన్ ఎన్నో ఆశలు పెట్టుకున్న సంక్షేమ పథకాలు గురించి ఏమంటున్నారు?

ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తి రాజకీయ నేతలకే కాదు. అందరికీ ఉంటుంది. మరి ఈ ప్రశ్నలను పార్టీలకు అతీతంగా ఉండే నిఖార్సైన కామన్ మ్యాన్ ని అడిగితే ఏమని సమాధానం చెబుతాడు? అలాగే ఏ ఎన్నికల్లోనైనా పార్టీ గెలుపోటముల్లో కీలకపాత్ర పోషించే మహిళా ఓటర్లను అడిగితే వాళ్లేం జవాబిస్తారు? ఎందుకంటే ఈ రెండు ప్రశ్నలకు వచ్చే సమాధానాల మీదే ..రాబోయే ఎన్నికల్లో వైసిపి భవితవ్యం ఆధారపడి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలుపుబాట పట్టించేది సంక్షేమ పథకాలేనని, సిఎం జగన్ తో సహా వైసిపి అభిమానులంతా ఇప్పటివరకూ ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మరి జగన్ అంతగా నమ్ముకున్న ఈ సంక్షేమ పథకాల గురించి అసలు జనం ఏమనుకుంటున్నారు? నిజంగానే ఆయన ఆశపడుతున్నట్లు ఈ సంక్షేమ పథకాలే జగన్ ని మళ్లీ గెలుపు బాట పట్టిస్తాయా? మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయా? పరిస్థితి అంత సానుకూలంగా ఉందా? అంటే సహజంగా సమాధానం అవునని రావాలి. కానీ ప్రస్తుతం ఎక్కువమంది నుంచి అందుకు విరుద్ధమైన జవాబు వస్తుండటమే, సిఎం జగన్‌ని కలవర పెడుతున్నట్లు అర్థమవుతోంది. ఇటీవల కాలంలో బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు అందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. మొన్నటిదాకా వై నాట్ 175 అంటూ ఊదరగొట్టిన జగన్‌ఆ తరువాత ఆ నినాదాన్ని పక్కనపెట్టేశారు. ఆ తరువాత అంతిమ గెలుపు మాత్రం మాదేననే ధీమా మాత్రం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. అయితే అలాంటి జగన్ ఉన్నట్టుండి.. తిరుపతిలో జరిగిన ఓ 'ఎడ్యుకేషన్ సమ్మిట్'లో మాట్లాడిన మాటలు ఆ పార్టీ శ్రేణుల్నే నివ్వెరపరిచాయి. జగన్ ఈ వ్యాఖ్యలతో ఇప్పటివరకూ ఊహలపల్లకీలో ఊరేగుతున్న వైసిపి క్యాడర్, ఒక్కసారిగా ఆకాశం నుంచి పాతాళంలోకి పడ్డట్లయింది. కారణం.. తమ అధినేత జగన్ నోటి నుంచి అలాంటి మాటలు ఇప్పుడే కాదు ఎప్పుడూ వస్తాయని వారు ఊహించకపోవడమే! ఇంతకీ ఈ చర్చా వేదికలో సిఎం జగన్ ఏమన్నారంటే"56 నెలలుగా అధికారంలో ఉన్నాను. నేను బెటర్‌గానే చేశానని అనుకుంటున్నా. ఎలాంటి విచారం లేదు. ఇప్పటికిప్పుడైనా సంతోషంగా దిగిపోతా"అని వ్యాఖ్యానించారు.

తమ ప్రియతమ నేత, తమ పార్టీ అధినేత ఒక్కసారిగా అలా అంత బేలగా మాట్లాడటం చూసి ఖంగుతినడం వైసిపి అభిమానుల వంతయింది. మరి ఉన్నట్టుండి సిఎం జగన్ ఎందుకు అలా మాట్లాడారు?సహజంగా లోకల్ ఫీడ్ బ్యాక్ ని, జగన్ ఎప్పుడూ పట్టించుకోనరనే విషయం అందరికీ తెలిసిందే.

మరి ఏ సోర్స్ ద్వారా ఏ విషయాలు తెలిస్తే జగన్ అలా మాట్లాడారు? అంటే రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజల మనోభావాలు ఎలాఉన్నాయనేది, ఖచ్చితంగా ఏదైనా గట్టి సోర్స్ ద్వారానే ఆయనకి తెలిసి ఉండాలి!

అందుకే ఆయన అలా మాట్లాడి ఉండాలని మెడ మీద తల ఉన్న ఎవరైనా ఊహించవచ్చు. మరి తాను ఇంతగా కష్టపడి ఇస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ఏమయ్యాయి? ఎంతో సానుకూలంగా ఉండాల్సిన పరిస్థితులు ఎందుకు ఇంత ప్రతికూలంగా మారాయి? అంటే ఈ ప్రశ్నలకు అన్ని వైపుల నుంచి వినిపిస్తున్న సమాధానం ఒకటే. అదేమిటంటే జగన్ పాలన ఒక చేత్తో ఇచ్చిమరో చేత్తో గిచ్చినట్లు ఉందని! అదెలాగంటే జగన్ ప్రభుత్వం గొప్పగా చెప్పే నవరత్నా లు ఉండే ప్రధాన సంక్షేమ పథకాలు వైఎస్సార్ రైతు భరోసా- వైఎస్సార్ ఆరోగ్య- అమ్మఒడి- పింఛన్ల పెంపు- పేదలందరికీ ఇళ్ళు- ఫీజు రీయింబర్స్ మెంట్- వైఎస్సార్ జలయజ్ఞం- మద్యపాన నిషేధం అని తెలిసిందే. అయితే మొదట్లో ఈ పథకాల పట్ల రాష్ట్ర ప్రజల్లో ఉన్న సానుకూలత, క్రమంగా ఆవిరవుతూ వస్తున్న పరిస్థితి. జగన్ సర్కారు సగర్వంగా చెప్పుకొంటున్న సంక్షేమ పథకాలపై, ప్రస్తుతం ఎక్కువ శాతం మంది మహిళలు పెదవి విరుస్తున్నారు. కారణం.. జగన్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త కొత్త పన్నులను విధిస్తుండం. రెండు.. ఆ పథకాల అమలులో ఉన్న లోపాలు, ఈ పరిస్థితికి దారితీసినట్లుగా కనిపిస్తోంది. సరే పథకాల అమలులో లొసుగుల విషయం పక్కనబెట్టినా.. పన్నులు,ధరల విషయంలో జగన్ బాదుడు మామూలుగా లేదని వారు వాపోతున్నారు. అసలు ఈ బాదుడు భరించేకంటే.. ఆ సంక్షేమ పథకాలు తీసేసినా పర్లేదనే వరకు, వారి ఆవేదన చేరిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జగన్ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చెత్త పన్నుతో పాటు.. పెరిగిన ఇంటి పన్నులు,కరెంటు చార్జీలు,బస్ చార్జీలు వైసిపి మద్దతుదారుల్లోనూ అసంతృప్తి సెగలు రేపుతున్నాయి. సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు భారీగా పెరిగిపోవడం పై అసంతృప్తి జ్వాలలు భగ్గుమంటున్నాయి. జగన్ సర్కార్ అధిక ధరలతో అందచేస్తున్న చిత్రవిచిత్రమైన బ్రాండ్ల మద్యంతో, అటు ఇల్లూ ఒళ్లూ రెండూ గుల్లయిపోతున్నాయి.

సంక్షేమ పథకాలంటూ జగన్ ఒక చేత్తో ఇచ్చినట్లే ఇస్తూ , మరో చేత్తో ఇలా అంతకు పదింతలు తమనుంచి లాక్కుంటూ బతుకులు భారం చేసేశారని మహిళలు మండిపడుతున్నారు. సంక్షేమ పథకాలంటూ జగన్ బటన్ నొక్కుడేమో గాని.. రాష్ట్రంలో నిరుపేదలు, కార్మికులు,చిరుద్యోగులు,మధ్య తరగతి ప్రజలు ఇలా అన్ని వర్గాల వారికి , బతుకు భారంగా మారిందని వాపోతున్నారు.పెరిగిన ధరలు,పెంచిన పన్నులతో నలుగురు సభ్యులుండే చిన్న కుటుంబానికి .. వైసిపి రాక ముందు నెలకు సుమారు 10 వేలు ఖర్చయితే.. ఇప్పుడు 20 వేలు దాటిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏమి చేసినా ఇంటి ఖర్చు తగ్గించుకోవటానికి వీలు లేకుండా పోయిందని, ఇందుకు జగన్ వైఖరే కారణమంటూ మండిపడుతున్నారు. ఒకవైపు ప్రతినెలా ఉద్యోగుల జీతాల విడుదల ఒక ప్రహసనంగా మారిపోవడం, మరోవైపు అనేక పథకాలకు బకాయిలు పెండింగ్‌లో ఉండటం, సిఎం జగన్ ప్రతిష్టను దారుణంగా దెబ్బతీస్తున్నాయి.

ఆసరా పథకాన్నే తీసుకుంటే.. కోటి మంది డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అనేది ఇప్పుడు సోదిలోనే లేకుండా పోయింది. సంక్షేమ పథకాల లెక్కల ప్రకారం.. ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళల ఖాతాలలో జనవరిలో సొమ్ములు జమ కావాల్సి ఉండగా.. ఫిబ్రవరి మధ్యకు వచ్చినా వాటి ఊసేలేదు. అలాగే జగనన్న విద్యాదీవెన పథకం నిధుల విడుదల కూడా, వాయిదాల మీద వాయిదాలు పడుతోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఎంతో పేరుతెచ్చిన ఆరోగ్య పథకం అమలు కూడా, జగన్ హయాంలో నామమాత్రంగా మారిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ప్రైవేటు ఆసుపత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో, అవి ఆరోగ్య సేవలు నిలిపివేశాయి. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే తప్ప, ఉచిత వైద్యం చేసేది లేదని హఠం వేశాయి. ఫలితంగా వైఎస్ ఎంతో గొప్ప లక్ష్యంతో ప్రారంభించిన ఆరోగ్య.. సొంత కొడుకు జమానాలో ఆనారోగ్యగా మారటం, కచ్చితంగా వైఎస్‌కు అప్రతిష్ఠనే నన్నది మనం మనుషులం అన్నంత నిజం! జగన్ ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకున్న సంక్షేమ పథకాలు ఏదోరకంగా అమలవుతున్నా.. ఈ స్థాయిలో మహిళల్లో అసంతృప్తి సెగలు రేగుతుండటం వైసిపి మద్దతుదారుల్లో ఆందోళన పెంచుతోంది. ఎన్నికలు సమీపిస్తున ఈ తరుణంలో సానుకూలత అంతా ఆవిరై, ఆగ్రహావేశలు రగులుతుండటంపై ఏం చెయ్యాలో తోచక తలలు పట్టుకుంటున్నారు.

ఇప్పటివరకూ సవాళ్లు- ప్రతిసవాళ్లతో ధీమా కనబర్చిన జగన్, తన ఇటీవలి ఓటమి వ్యాఖ్యలతో అదంతా మేకపోతు గాంభీర్యమేనని తేల్చేసినట్లయింది. మరి ఈ పరిస్థితిని జగన్ ఎలా అధిగమిస్తారు ? దీనికి అతని దగ్గర మంత్రదండం లాంటి వ్యూహం ఏమైనా ఉందా? లేక ఎంతోమంది కాకలు తీరిన రాజకీయ యోధులు సైతం కాల ప్రవాహంలో కనుమరుగైనట్లు తాను కూడా ఒన్ టైమ్ వండరర్‌గానే మిగిలిపోతారా?లేక తానే చెప్పుకొంటున్నట్లు అర్జునుడి లాగా విజయ శంఖారావం పూరిస్తా రా ? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు మరికొద్ది నెలల్లోనే లభించనున్నాయి.

# బాక్సైట్ దోచుకుని భారతీ సిమెంట్స్‌కు తరలింపు



- మోడీ రోడ్ షో చూసి వైసీపీ గుండె పగిలింది
- ఓటు వేసిన గిరిజనులకు జగన్ కాటు వేశాడు
- గిరిజనులకు బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ రద్దు చేసిన దుర్మార్గుడు జగన్
- జనవరిలో నొక్కిన బటన్ కు నేటికీ డబ్బులెందుకు జమకాలేదు?
- బటన్ నొక్కిన 24 గంటల్లో పడాల్సిన డబ్బులు ఎందుకు పడలేదు జగన్?
- కురుపాం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు


కురుపాం

ఓటు వేసిన గిరిజనులనే జగన్మోహన్ రెడ్డి కాటేశాడని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అన్నారు. తాము బెస్ట్ అవెయలబుల్ స్కూల్స్ తీసుకొస్తే వాటిని రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కురుపాంలో గురువారం నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."జగన్ దళిత ద్రోహి, గిరిజనుల ద్రోహి. మీకోసం ఈ ఐదేళ్లలో జగన్ ఏమైనా అభివృద్ధి చేశాడా? ఇక్కడ వైసీపీకి అన్ని సీట్లు కట్టబెడితే అభివృద్ధి జాడలేకుండా చేశాడు. ఓటు వేసిన వాళ్లను కాటు వేసే రకం ఈ జగన్ రెడ్డి. కనీసం ఇప్పటి వరకు ఒక రోడ్డు వేశాడా? మీకోసం ఒక్క సంక్షేమయినా చేశాడా?. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గం గిరిజనులు. మారుమూల ప్రాంతంలో ఉంటారు. అడవుల్లో ఉంటారు. అలాంటి గిరిజనుల కోసం టీడీపీ 16 పథకాలు తీసుకొస్తే జగన్ రెడ్డి వాటిని రద్దు చేశాడు.

టీడీపీ హయాంలో ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా గిరిజన బిడ్డలందరినీ ప్రపంచంలో ఏ యూనివర్సిటీకి కావాలంటే అక్కడకు పంపించి చదివించాం. కానీ ఆ పథకాన్ని రద్దు చేశారు. గిరిజనుల కోసం బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే వాటిని రద్దు చేశారు. 60 శాతం సబ్సిడీతో ట్రైకార్ ద్వారా రుణాలు ఇచ్చాం. మరి ఈ ఐదేళ్లలో ఒక్క పథకమైనా మీకు అందిందా? గిరిజనుల్లో పేదవారు ఉంటారనే 'గిరి గోరుముద్ద' పథకం కింద బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాం అది కూడా రద్దు చేశారు.

కేంద్రం మంజూరు చేసిన 'ఏకలవ్య మోడల్ స్కూల్స్' ని నిర్వీర్యం చేశారు. 'జగజ్జీవన్ రావ్ జ్యోతి' పథకం పెట్టి 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తే వాటిని రద్దు చేశారు. టీడీపీ హయాంలో కరెంట్ చార్జీలు రూ. 200 ఉంటే ఇప్పుడు రూ.1000 కి పెంచారు. జగన్ కి గిరిజనులంటే చిన్నచూపు.



టీడీపీ హయాంలో గిరిజనుల ఆరోగ్యం కోసం మొబైల్ అంబులెన్సులు, ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేస్తే ఈరోజు వాటిని రద్దుచేశారు. టీడీపీ హయాంలో 'గిరి నెట్' తీసుకొచ్చాను. అల్లూరి సీతారామరాజు మ్యూజియం, రూ.500 కోట్లతో సెవెన్ డే టెక్నాలజీ తెచ్చాను. అవన్నీ రద్దు చేశారు. టీడీపీ హయాంలో బాక్సైట్ ఆపేస్తే ఇప్పుడు బాక్సైట్ ని లాటరైట్ ముసుగులో భారతీ సిమెంట్ కి దోచిపెట్టారు.

టీడీపీ ప్రభుత్వంలో జీవో నెం.3 ద్వారా స్థానిక ఉద్యోగాలు కల్పించాం. జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశాడు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెం.3 కోసం పోరాటం చేసి స్థానిక ఉద్యోగాలు కల్పించే బాద్యత నాది. గిరిజన ప్రాంతంలో ఒక్క రోడ్డయినావేశారా? ఒక్క గుంతయినా పూడ్చారా? గిరిజనులకు ద్రోహం చేసిన జగన్ తాను గిరిజన బిడ్డను అని అబద్దాలు చెబుతున్నారు. ఇతను గిరిజన బిడ్డ కాదు, క్యాన్సర్ గడ్డ. ఎస్సీల 26 పథకాలను రద్దు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పైన దాడులు చేయించాడా. మన ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, లకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తా. వైసీపీ ఏర్పాటు చేసిన నవరత్నాలు-నవమోసాలయ్యాయి. అందుకే నేను మీ కోసం సూపర్ సిక్స్, ఎన్నికల మేనిఫెస్టో, మోడీ గ్యారంటీ తీసుకొచ్చాం.

విజయవాడలో జరిగిన మోడీ రోడ్ షో చూసి వైసీపీ గుండె పగిలింది. ఓటమి ఖాయమని నిర్ణయించుకున్నారు. మీ ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పాలి. పార్లమెంట్ కి కమలం పువ్వు, అసెంబ్లీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమిని గెలిపించాలి. పేదవాళ్లందరికీ పింఛన్లు ఇస్తా.

గతంలో జగన్ రెడ్డి పాదయాత్ర చేసి, తలపైన ముద్దులు పెట్టాడు అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి బాదుడే బాదుడు. కరెంటు ఛార్జీలు పెంచారు. మద్యంపై రేట్లు పెంచేశారు. టీడీపీ హయాంలో క్వార్టర్ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 కి పెంచాడు. అదనంగా రూ.140 దోచుకుంటున్నాడు. అది కూడా నాశీరకం మద్యం. మద్యంలో దోచుకుంటున్న డబ్బులన్నీ తాడేపల్లి కొంపకు చేరతాయి. పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకులు, రేట్లు పెంచేశాడు. చెత్త



పన్ను వేశాడు దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా లేదా? మళ్లీ టీడీపీ వచ్చిన తర్వాత ఇవన్నీ రద్దు చేస్తా.

టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతా. సంవత్సరానికి 4లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదు సంవత్సారాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. కురుపాంలో చదువుకున్న బిడ్డలు ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే వర్క్ ఫ్రం హోమ్ చేసుకునేలా ఏర్పాటు చేస్తా. నైపుణ్య కేంద్రాలు, స్కిల్ సెన్సర్స్ చేసి మిమ్మల్ని ఆదుకుంటా. ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగభృతి కింద రూ.3 వేలు ఇస్తా.

నాయకుడు అంటే యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి, ఆదాయాన్ని పెంచాలి, రైతుకు అండగా ఉండాలి. కానీ, జగన్ రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కి ప్రజలకు మోసం చేస్తున్నాడు. బటన్ నొక్కి ఎంత బొక్కావో, ప్రజలపై ఎంత భారం వేశావో సమాధానం చెప్పాలి. రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్నావు.



జనవరి లో బటన్ నొక్కాడు మరి ఇప్పటి వరకు మీ అకౌంట్లలో ఒక్క రూపాయైనా వచ్చిందా? ఉత్తుత్తి బటన్లతో ప్రజలకు ఉపయోగం ఏమీ లేదు ఆ బటన్లు జగన్ రెడ్డి దళారులకు, కాంట్రాక్టర్లకు మాత్రమే. జనవరి నుంచి ఇప్పటి వరకు రూ.16 వేల కోట్లు రూపాయలు కాంట్రక్టర్లకు దోచిపెట్టిన దుర్మార్గుడు జగన్.

### మీరు భూములు కొనాలన్నా... అమ్మాలన్నా జగన్ అనుమతి కావాలా.?

జగన్ రెడ్డి ఓ దుర్మార్గుడు, విధ్వంసకారుడు, దోపిడీదారడు. ఇలాంటి వ్యక్తిని మళ్లీ భరిస్తారా? సాగు చేసుకున్న భూములపై గిరిజనులకు హక్కు కల్పించాం. గిరిజలనులు పండించే కాఫీని అరకు కాఫీగా నామకరణం చేశా. కానీ, జగన్ మీ భూమి పత్రాలపై ఫొటో వేసుకుని 'జగనన్న భూహక్కు పథకం' అంటున్నాడు. ఈరోజు మీ భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఉంది మళ్లీ జగన్ వస్తే అది కూడా ఉండదు. భూమికి సంబంధించిన ఒరిజినల్స్ అన్నీ జగన్ దగ్గర పెట్టుకుని మీకు జిరాక్స్ ఇస్తాడంట.

మీ భూమి మీరు అమ్ముకోడానికి కూడా జగన్ పర్మిషన్ కావాలంట. మీరు అమ్మాలన్నా, కొనాలన్నా ఎమ్మార్వో, ఆర్డీవో కాకుండా జగన్ రెడ్డి గుమస్తా పర్మిషన్ కావాలి. మీరు సంపాదించిన ఆస్తి మీ హక్కు...దాన్ని తీసేస్తాడంట. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పైనే పెడతాను. ఇక్కడున్న ఎమ్మెల్యే మిమ్మల్ని విపరీతంగా దోచేసింది. ఇసుకను కూడా దోచేసింది. అలాంటి ఎమ్మెల్యే మీకు వద్దు.

### కురుపాం నియోజకవర్గానికి టీడీపీ ఇస్తున్న హామీలు

ఏనుగుల వల్ల పంటలు నాశనమవుతున్నాయి.దానికి పరిష్కారం చూపిస్తా. తోటపల్లి బ్యారేజ్ పాత ప్రధాన కాల్వకు మిగులు జలాలు అందించి లిఫ్ట్ ద్వారా నీరందిస్తా. కోమరాడ, గరుకుపల్లి మండలాలకు నీరిస్తా. పూర్ణపాడు-లాబేసు మధ్య బ్రిడ్జి ఏర్పాటు చేస్తా. కురుపాం, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం మండలాలకు సాగునీరు అందించడానికి గుమ్మిడి గడ్డపై మినీ రిజర్వాయర్ నిర్మాణం చేస్తా.

గుమ్మలక్ష్మీపురం మండలంలో జీడి పరిశ్రమ ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ఇప్పిస్తా. తోటపల్లి దగ్గర కొత్త వంతెన కట్టిస్తా. డ్రిప్ ఇరిగేషన్ పెడతా.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024

## ఓట్ల కోసమే బీజేపీ నేతల మత చిచ్చు

- విశ్వనగరంపై విషం చిమ్ముతున్నారు
- ఎన్నికల అధికారులు కేసులు పెట్టాలి
- సరూర్‌నగర్ జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**సరూర్‌నగర్, మహానాడు:**

ఓట్ల కోసమే బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా గురు వారం సరూర్ నగర్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. ఈ లోక్‌సభ ఎన్నిక లు దేశ ప్రజలకు జీవన్మరణ సమస్య. ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడిరది. దేశంపై, సమాజంపై, రాజ్యాంగంపై, రిజర్వేషన్లపై దాడి చేయాలని మోదీ, అమిత్ షా బయలుదేరారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు, రిజర్వేషన్లను రక్షించేందుకు బాహుబలిలా రాహుల్‌గాంధీ ముందుకు వచ్చారు. తెలంగాణ గడ్డపై నుంచే యుద్ధం ప్రకటిం చారు. ఈ యుద్ధంలో తెలంగాణ సమాజం రాహుల్‌గాంధీకి మద్దతుగా నిలవాలి. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని మత విద్వేషాలు రెచ్చగొట్టేలా అమిత్ షా మాట్లాడుతున్నారు. ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు. రిజర్వేషన్లు రద్దు చేసి దేశాన్ని దోచుకో వాలన్న బీజేపీ ప్రయత్నాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంలో మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దు. కాంగ్రెస్ కృషి వల్లే హైదరాబాద్ విశ్వ నగరంగా రూపుదిద్దుకుంది.

ఈ విశ్వ నగరంపై బీజేపీ విషం చిమ్ముతోంది. మతం చిచ్చుపెట్టి ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తోంది. తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నా. బీజేపీ ఉచ్చులో పడొద్దు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టే



వ్యాఖ్యలు చేసిన బీజేపీ నేతలపై ఎన్నికల అధికారులు కేసులు పెట్టాలి. బీజేపీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డు తప్ప మోదీ తెచ్చింది ఏమీ లేదన్నారు. ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు.

## కేసీఆర్ నీ పప్పులుడకవ్...

- రాక్షస పాలనతో తెలంగాణను దోచావు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కంటోన్మెంట్, మహానాడు:**

తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే ఉద్యమ నినాదాలకు తిలోదకాలిచ్చి నియంత పాలన సాగించారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన కంటోన్మెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నేనే రాజు, నేనే మంత్రిని అనే విధంగా రాక్షస పాలన సాగించి తెలంగాణ సంపదను సర్వం దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలను గౌరవించకుండా, గుర్తించకుండా వారి ఉనికే లేకుండా చేశారన్నారు. నేడు అధికారం పోగానే ప్రతిపక్షం గుర్తుకువచ్చిందని, వెయ్యి గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు కొట్టుకుపోయిన పరిస్థితిని గుర్తుకు తెస్తుందని అన్నారు. తెలంగాణ సమాజం గాలివానలో నువ్వు



కొట్టుకుపోయి ఐదు నెలలు పోయింది.

ఇప్పుడు నువ్వు మాజీవి. ఇప్పుడు ఆ పప్పులు ఉడకవు. మళ్లీ ఉద్యమ సెంటిమెంట్ రగిలించి లబ్ధి పొందాలను కుంటున్నావు. తెలంగాణ ప్రజల సెంటిమెంట్‌పై మాకు గౌరవం ఉంది. అందుకే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి వారి చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని హితవుపలికారు.



## రాజమండ్రి నెక్స్ట్ లెవెల్ అంటే ఇదేనా?

- అరగంట వర్షానికే నగరం జలమయం
- కమీషన్ల కోసం నాశనం చేశారు
- భరత్‌పై కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజం

**రాజమహేంద్రవరం:**

కమీషన్ల కోసం మార్గాని భరత్ రామ్ రాజమండ్రి నగరాన్ని నాశనం చేశారని సిటీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మండిపడ్డారు. తిలక్ రోడ్డులోని తన ఎన్నికల ప్రచార శిబిరంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భరత్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భరత్ రామ్ చేసిన అభివృద్ధి చూసి జబర్దస్త్ కమెడియన్లు కామెడీ చేస్తున్నారన్నారు. ఎండా కాలంలో కురిసిన అరగంట వర్షానికే నగరం జలదిగ్బంధం అయిందని, నెక్స్ట్ లెవెల్ అంటే ద్విచక్ర వాహనాలు, కార్లు కొట్టుకుపోవడమేనా అంటూ ఎద్దేవా చేశారు. భరత్‌రామ్ 25 శాతం కమీషన్ కారణంగా నగరం నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకిరామయ్య, ఉమా మార్కండేయస్వామి ఆలయం మాజీ చైర్మన్ ఇన్నమూరి దీపు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చిన్నరాజు, కనకాల రాజా, ముసిని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చోట్లా వైకాపాకు బొక్కే

- టీవీ9 ఇంటర్వ్యూలో జగన్మోహన్ రెడ్డి ముఖంలో ప్రేత కళ
- జగన్మోహన్ రెడ్డి పాలనలో కట్టిన ప్రాజెక్టు ఒక్కటి లేదు... కొట్టుకుపోయిందే ఎక్కువ
- రాష్ట్రానికి వచ్చిన ఫ్యాక్టరీ ఒక్కటి కూడా లేదు... కమీషన్లు ఇవ్వలేదని అమర్ రాజా ను బలవంతంగా తరిమేశారు
- అభివృద్ధితో కూడిన సంక్షేమమే చంద్రబాబు నాయుడు లక్ష్యం
- నరసాపురం పార్లమెంటు సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు

**నరసాపురం,మహానాడు:**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కొత్తగా కట్టింది ఒక్క ప్రాజెక్టు కూడా లేదని, కొట్టుకుపోయినవే ఎక్కువని నర్సాపురం పార్లమెంటు సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును 77% పూర్తి చేసి ఇస్తే, ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి రెండు శాతం కూడా పూర్తి చేయలేదన్నారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తిగా జగన్మోహన్ రెడ్డి పడు కోబెట్టేశారని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకముందే హడావుడి ప్రారంభించారని, అందుకే నీళ్లు కూడా రాలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అలసత్వ వైఖరి వల్ల పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయని, ఇసుక మాఫియా పుణ్యమా అని అన్నమయ్య ప్రాజెక్టు కూడా కొట్టుకు పోయిందన్నారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనిగిరి సభలో చెప్పారని గుర్తు చేశారు.

గురువారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, డబ్బులు ఇవ్వనందుకు అమర్ రాజా ఫ్యాక్టరీని బలవంతంగా రాష్ట్రం నుంచి తరిమి వేశారన్నారు. అమర్ రాజా పరిశ్రమ విస్తరణ కోసం 20 నుంచి 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను పెట్టాలని యాజమాన్యం భావించిందన్నారు. అయినా తమ కమిషన్ల కక్కుర్తి కోసం స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే పరిశ్రమను తరిమి వేశారన్నారు.

భూరక్ష పథకంలో ప్రజల ఆస్తులపై జగన్మోహన్ రెడ్డి తన వేసుకుంటారని, ఒరిజినల్ డాక్యుమెంట్లను తన వద్ద పెట్టుకొని, భూ యజమానికి మాత్రం జిరాక్స్ పత్రాలను ఇస్తారన్నారు. ఆ తరువాత ఒరిజినల్ పత్రాలను తనఖా పెట్టి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులపై అప్పులు చేస్తారన్నారు .

అభివృద్ధితో కూడిన సంక్షేమాన్ని అమలు చేయడమే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రఘురామకృష్ణంరాజు తెలిపారు. అభివృద్ధి ద్వారా వచ్చే ఆదాయంతో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం తప్పు కాదన్నారు. హర్ ఘర్ కి జల్ పేరిట కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంటింటికి మంచి నీటి సరఫరా పథకాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు.

కనిగిరి బహిరంగ సభలో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విషయాన్ని చెప్పారన్నారు. ఇదే విషయాన్ని గత 15 రోజులుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండి నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తున్నానని చెప్పారు. నరసాపురం పార్లమెంటు సభ్యునిగా గతంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి ఈ పథకాన్ని ఉభయ గోదావరి జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని కోరానని తెలిపారు. దానికి కేంద్రమంత్రి కూడా సానుకూలంగా స్పందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు భరించే ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులను కేటాయించాల్సి ఉంటుందని చెప్పారు.



తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో ఆక్వా సాగు వల్ల తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు. విద్యేశ్వరం ప్రాజెక్టు నుంచి పైప్ లైన్ ద్వారా 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఒక రిజర్వాయర్ నిర్మించి, ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా ఇంటింటికి మంచి నీటి సరఫరా చేయాలని ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. కానీ వైసీపీ నాయకులు రూపాయకి అర్ధ రూపాయ కమిషన్ లేకపోతే తగ్గేదే లేదంటూ భీష్మించుకొని కూర్చోవడం వల్లే, అంత పెద్ద మొత్తంలో కమీషన్లు ఇవ్వలేక ఇంటింటికి మంచినీటి పథకం అటకెక్కిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

### జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు అభ్యంతరాన్ని తెలిపిన సిబిఐ

ఎన్నికల అనంతరం 15 రోజులపాటు భార్యతో కలిసి లండన్, స్విట్జర్లాండ్ వెళ్లడానికి అనుమతినివ్వాలని కోరుతూ, జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటీషన్ పై సిబిఐ అభ్యంతరాన్ని వ్యక్తం చేసిందని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. సాధారణంగా అయితే జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు సిబిఐ అభ్యంతరాన్ని తెలియజేయదన్నారు. విదేశాలకు వెళ్లి వస్తే వెళ్లి రండి... కానీ ఎక్కడ ఉంటారో చెప్పాలని మాత్రమే కోరుతుందన్నారు. అయినా జగన్మోహన్ రెడ్డి ఎక్కడ ఉన్నారో కూడా సిబిఐకి చెప్పరని ఎద్దేవా చేశారు. అటువంటి సీబీఐ, జగన్మోహన్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో విదేశీ పర్యటనకు అనుమతించవద్దని కోరడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు.

ఇటీవల రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిల మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లేందుకు పాస్పోర్టులు రెడీ చేసుకుంటున్నాడని, ఈసారి విదేశాలకు వెళితే తిరిగి రాడేమోననే అనుమానాన్ని వ్యక్తం చేశారని గుర్తు చేశారు. గత ఏడు ఎనిమిది నెలల క్రితం నేను అమెరికాకు వెళ్లినప్పుడు, జగన్మోహన్ రెడ్డి కూడా యూరప్ పర్యటనకు వెళ్లారు. అప్పుడు నేను కొన్ని బ్యాంకర్ల పేర్లను ప్రస్తావించాను. హిమాన్ ఐలాండ్స్ వచ్చిన ఏ బ్యాంకర్లు జగన్మోహన్ రెడ్డిని కలిశారో చెప్పానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓటమి తధ్యమని క్రిస్టల్ క్లియర్ గా తేలిపోయింది.

గతంలో వై నాట్ 175 అని అహంకారంతో జగన్మోహన్ రెడ్డి చెప్పేవారని, ఇప్పుడు ఏడుస్తూ చెబుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ని, డి ఐ జి అమ్మిరెడ్డి తో పాటు, ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు, నలుగురు జిల్లా ఎస్పీలను ఎన్నికల సంఘం బదిలీ చేయడం జరిగిందన్నారు. దీనితో అధికారులను మార్చేస్తున్నారని, ఎన్నికలు సక్రమంగా జరుగుతాయో లేదోనని జగన్మోహన్ రెడ్డి గద్గద స్వరంతో ఆందోళన చెందుతున్నారన్న ఆయన, గతంలో అహంకారం కొట్టొచ్చినట్లు కనిపించే జగన్మోహన్ రెడ్డి ముఖంలో ఇప్పుడు ఓటమి భయం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు.

జగన్మోహన్ రెడ్డి ముఖం చూస్తే, రానున్న ఎన్నికల్లో ఆయన ఓడిపోబోతున్నారని స్పష్టమవుతోందన్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ఈసారి విదేశాలకు వెళితే తిరిగి రారేమోనని కాబోలు సిబిఐ అభ్యంతరాన్ని తెలియజేసి ఉంటుందన్నారు. ఈ కేసును మే 14వ తేదీకి వాయిదా వేశారన్న రఘురామకృష్ణంరాజు, ఈ సమయంలో జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతిని ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదన్నారు.

జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు సిబిఐ అనుమతి ఇస్తుందా? నిరాకరిస్తుందా?? అన్నది వేచి చూడాలని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. సిబిఐ కోర్టులోని జగన్మోహన్ రెడ్డి డిశ్చార్జ్ పిటిషన్లను త్వరితగతిన విచారించి, పరిష్కరించాలని కోరుతూ, గతం లో సుప్రీం కోర్టులో తాను పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు కూడా డిశ్చార్జ్ పిటిషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించిందన్నారు.

సీబీఐ కోర్టు నుంచి బదిలీ అయిన న్యాయమూర్తిని తీర్పు ఇచ్చేవరకు కొనసాగించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటీషన్‌ను దాఖలు చేసినట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. డిశ్చార్జ్ పిటిషన్లను విని తీర్పు ఇస్తే, కేసుల ట్రయల్ ప్రారంభం అవుతుందన్నారు. సుప్రీం కోర్టు సెలవులలోపే, రేపు కూడా నేను దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు.

తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్ నిర్మాణాన్ని ఎవరు ఆపలేరన్నారు. అమరావతి పునర్నిర్మాణానికి బిజెపితో పాటు, పవన్ కళ్యాణ్ కూడా సంపూర్ణ మద్దతును ప్రకటించారని గుర్తు చేశారు.

### కూటమి క్లీన్ స్వీప్ చేస్తుంది

విశాఖపట్నం పార్లమెంటరీ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలు, విజయనగరంలో కొంత పోటాపోటీగా స్థానాలలోనూ జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్‌తో కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని రఘురామకృష్ణంరాజు తెలిపారు. విశాఖపట్నం రాజధాని అని ప్రకటించినందుకు ఉత్తరాంధ్రలో, అమరావతిని రాజధాని కాదని అన్నందుకు ఇక్కడ రెండు చోట్ల వైకాపాకు బొక్కేనని అన్నారు. నరసాపురం పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలను, అమలాపురం పార్లమెంట్ స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలు, ఉదయ గోదావరి జిల్లా లో క్లీన్ స్వీప్ చేయడం ఖాయమన్నారు.

### చిత్తయిన సిఎస్ ఎత్తుగడ

జగన్మోహన్ రెడ్డి ఐదు నెలల క్రితమే బటన్ నొక్కగా ఇప్పటికీ లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని, ఇప్పుడు కొత్తగా బటన్ నొక్కాలని జగన్మోహన్ రెడ్డిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) జవహర్ రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారని రఘురామకృష్ణంరాజు తెలిపారు. ఇద్దరు ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి ప్రముఖ న్యాయవాదులు వాదనలను వినిపించగా, న్యాయస్థానం ఎన్నికల కమిషన్ కు ప్రభుత్వ వాదనను సిఫార్సు చేసిందన్నారు. ఐదు నెలల క్రితమే నొక్కిన బటన్ కు సంబంధించిన డబ్బులు ఇంకా లబ్ధిదారుల ఖాతాలలో జమ కాలేదని, ఎన్నికలకు రెండు రోజుల ముందు బటన్ నొక్కాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తేల్చి చెప్పిందన్నారు.

ఎన్నికల తరువాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బటన్ నొక్కి లబ్ధిదారులకు మేలు చేకూర్చాలని సూచించిందని తెలిపారు. తెల్లారితే పోలింగ్ అనగా మహిళల అకౌంట్లో డబ్బులు జమ చేస్తే వారు మురిసిపోయి ఓట్లు వేస్తారని ఈ తరహా కుట్రకు తెర లేపారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు . తాము వేసిన ఎత్తుగడ ఇలా చిత్తైపోతుందని బహుశా ఆలోచించి ఉండరన్నారు. గత ఐదు నెలల క్రితం నొక్కిన బటన్ కు సంబంధించిన డబ్బులు లబ్ధిదారుల ఖాతాలలో చేరి ఉంటే, ఇప్పుడు బటను నొక్కడానికి ఎన్నికల సంఘం అనుమతిని ఇచ్చి ఉండేది అన్నారు.

### ఏబీ వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్ అన్యాయం

సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై రెండు సార్లు సస్పెన్షన్ వేటు వేయడం తీవ్ర అన్యాయమని రఘురామకృష్ణంరాజు అన్నారు. క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందన్నారు. ఏబీ వెంకటేశ్వరరావు ఈనెల 31వ తేదీన రిటైర్మెంట్ కాబోతున్నారని, కొత్త ప్రభుత్వం ఆయన సేవలను ఎలా వినియోగించుకుంటుందో చూడాలన్నారు.

టీవీ9లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ముఖంలో ప్రేత కళ కనిపించిందన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య గురించి ప్రశ్నించినప్పుడు తమ్ముడు తప్పు చేయలేదని నమ్మానని, తన చెల్లెలు చంద్రబాబు నాయుడు చేతిలో ఉన్నారనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు చేతిలో సీబీఐ ఉండి ఉంటే, ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి కోర్టుకు హాజరు కాకుండా ఉండేవారా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరితే, సిబిఐ సహకరించలేదని గుర్తు చేశారు.

వైయస్ వివేకానంద రెడ్డిని ఎవరు చంపారో పులివెందుల పూల అంగడిలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. సాక్షి టీవీలో ప్రసారం చేయాల్సిన జగన్మోహన్ రెడ్డి ఇంటర్వ్యూలను సాక్షి 9, సాక్షి ఎన్ చానల్లో ప్రసారం చేసే ప్రజలను వంచించాలనుకుంటున్నారని, కానీ ప్రజలకు ఇప్పటికే వాస్తవాలు ఏమిటో తెలిసిపోయాయన్నారు. ప్రస్తుతం సట్టా మార్కెట్లో ప్రభుత్వ ఏర్పాటుపై జోరుగా పందాలను కాస్తున్నారని, ఆ పందాలతో మనకు సంబంధం లేకపోయినప్పటికీ, మార్కెట్ ట్రెండ్ ను తెలియజేయడానికి చెబుతున్నానన్నారు. తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని రూపాయలకు రెండు రూపాయల పావలా చొప్పున పందాలను కాస్తున్నారన్నారు. ఇక వైకాపాకు 62 సీట్లు వస్తాయని పందాలను కాస్తున్నప్పటికీ, వాస్తవానికి 42 స్థానాలు కూడా వచ్చే అవకాశం లేదన్నారు.

### చంద్రబాబు బహిరంగ సభను సక్సెస్ చేయాలి


ఉండి, పరిసరా ప్రాంతాలలోని ప్రజలు శుక్రవారం ఉదయం ఉండిలో నిర్వహించే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సభను సక్సెస్ చేయాలని రఘురామకృష్ణం రాజు కోరారు. ఉదయం 10 గంటలకే సభ ఉంటుందన్న ఆయన, పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు మోడీ అభిమానులు ఈ సభలో పాల్గొనాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు ఎలాగో సభాస్థలి వద్దనే ఉంటారని ఆయన తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024

# సిద్దిపేట జిల్లాను రద్దు కానివ్వం..

- రైతుబంధు ఆపడం...ఇదేనా మార్పు?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్ధిపేట:**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్‌లో నడుస్తోందని, జిల్లాలను రద్దు చేస్తామం టున్నారని, ప్రాణం పోయినా సిద్దిపేట జిల్లాను రద్దు చేయించనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణం శివానుభవ మండపంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అనంతరం ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో మార్పు వస్తుందని చెబుతున్నారని, రైతుబంధు ఇవ్వకపోవడం ఇదేనా మార్పు అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేల్కెందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.150 కోట్ల పనులు ఆపారని, వెటర్నరీ కళాశాల తరలించారని తెలిపారు. బీజేపీ



అభ్యర్థి దుబ్బాకలో ఏమీ చేయలేదన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఫారుక్ హుస్సేన్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజలింగం, దరిపల్లి శ్రీను, రమేష్, ఆర్ఎంపీల సంఘం నాయకులు ముదిగొండ శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నవసందేహాలకు సమాధానం చెప్పండి...జగన్

- పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి లేఖ



**కడప:**
పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, క్రమశిక్షణా రాహిత్యంపై సీఎం జగన్మో హన్‌రెడ్డికి నవ సందేహాల పేరిట లేఖ రాశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి మీరు వినోదం చూస్తున్నారు. రాష్ట్ర రాబడి పెంచుకోకుండా స్థిరాస్తుల కల్పన చేయకుండా సంక్షేమ పథకాల సాకు చూపి ఆర్థిక అరాచకత్వానికి పాల్పడ్డారు.

కనీసం రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలకు ప్రజలు నోచుకోలేదు. ఉద్యోగులు ఒకటో తేదీన జీతాలు తీసుకోలేదు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులను కళ్ల చూడలేదు. ఇంతటి ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం మున్నెన్నడూ లేదు. నిజంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం మీద మీకు చిత్తశుద్ధి ఉంటే ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం వల్ల నలుగుతున్న ప్రజలు అడిగే ఈ సందేహా లను నివృత్తి చేయాలని కోరారు.

### పన్నుల వాత...అప్పుల మోత

బ్రాండ్ ఇమేజ్‌ని గంగలో కలిపి, జనంపై ఓ వైపు పన్నుల వాత మరోవైపు అప్పుల మోత... 12 లక్షల కోట్ల రుణాలతో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని అపకీర్తిపాలు చేసింది మీరు కాదా? రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 2019-20లో 31.32 శాతంగా ఉన్న ప్రజా రుణాలు (పబ్లిక్ డెట్స్) 2022%-%23 ఆర్థిక సంవత్సరం నాటికి 33.32 శాతానికి పెరగటం మీ చలువ కాదా? 2020 నవంబరు నాటికే పరిమితిని మించి రాష్ట్రం అప్పులు తెచ్చుకుంటోంది,

ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో పాటు 'క్రిసిల్' వంటి సంస్థలు హెచ్చరించినా పరిస్థితిని ఎందుకు చక్కదిద్దలేకపోయారు ? అన్నిటితో పాటు ఆస్తి పన్ను 45 శాతం పెంచారు. ఇంట్లో రోజూ పుట్టే చెత్తకు కూడా కొత్తగా పన్ను వేశారు. దేశంలో ఎక్కడా లేనట్టు పెట్రో ఉత్పత్తులపై మీ పన్ను కింద రూ.70 వేల కోట్లు అదనపు భారం మోపారు. ఇంకా ప్రజలు మిమ్మల్ని మళ్లీ ఎందుకు ఎన్నుకోవాలి?

### నిధులను దారిమళ్లించిన మిమ్మల్ని ఎందుకు క్షమించాలి?

ఎక్కడా అప్పులు పుట్టని పరిస్థితి. కొత్త అప్పు తెస్తే తప్ప జీతాలివ్వలేని స్థితి.

ఈ దయనీయస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించే మార్గం ఉంటుందా? రాష్ట్రంలో 70 శాతంగా ఉన్న పన్ను రాబడి కాక పన్నేతర రాబడిని ఏ మాత్రం పెంచుకోకుండా కేవలం అప్పులపైనే ఆధారపడటం, వివిధ పథకాల కింద కేంద్రం ఇచ్చే నిధులను కూడా అడ్డగోలుగా దారి మళ్లించి ఏ విధంగా గొప్ప పాలనో చెప్పగలరా? పంచాయతీ, మున్సిపల్ నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లించడం రాజ్యాంగం 73, 74 సవరణల స్ఫూర్తికి విరుద్ధం కాదా? ఖజానాకు రావాల్సిన నిధులు కార్పొరేషన్లకు మళ్లించి ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని మించి అప్పులు తెచ్చి పుట్టబోయే పిల్లల నెత్తిన సైతం భారం మోపిన మిమ్మల్ని ప్రజలెందుకు క్షమించాలి? ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయల మేర దారిమళ్లించిన మిమ్మల్ని దళిత, గిరిజన బలహీన వర్గాలు ఎలా నమ్ముతారని మీరనుకుంటున్నారు? సరైన సమాచారం, సమగ్ర వివరాలతో ఈ నవసందేహా లను తీర్చిన తర్వాతనే రాష్ట్ర ప్రజానీకాన్ని ఓట్లు అడగాలి. అప్పటివరకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

# లాయర్ల కష్టానికి త్వరలోనే ఫలితం

### అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిట్లింగ్ రద్దు
### టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్

**విజయవాడ, :**
జగన్ తెచ్చిన నల్లచట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా లాయర్లు చేసిన న్యాయ పోరాటంతో ప్రజల్లో అవగాహన పెరిగిందని, త్వరలోనే ఫలితం రాబోతుందని టీడీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గవర్నర్ పేట సివిల్ కోర్ట్ కాంపౌండ్‌లోని బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో సభ్యులతో గురువారం ఆత్మీయ సమావేశంలో కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్‌కు అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కొత్త చంద్రమౌళి, జనరల్ సెక్రటరీ అరిగల శివరామప్రసాద్, వైస్



ప్రెసిడెంట్ గుందూరి వెంకటరామశర్మ, జాయింట్ సెక్రటరీ కలతోటి క్రాంతికుమార్, లేడీ సెక్రటరీ సిద్దబత్తిని రాజ్యలక్ష్మీ, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, గెద్దం రాజేశ్వరరావు, ఎనుబోతు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కూటమి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

- రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు రావాలి
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
తాళ్లూరు మండలం బొద్దికూరపాడు, వెలుగువారిపాలెం గ్రామాలలో దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీ ఆస్తులు కాపాడుకోవా లన్నా, మీకు భద్రత కావాలన్నా చంద్రబాబును ముఖ్య మంత్రిగా చేసుకోవాలన్నారు. జగన్ ల్యాండ్ టైటిలింగ్ చట్టం మన మెడకు ఉచ్చుగా మారుతుందని, కూటమి రాగానే రద్దు చేస్తానని చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. విద్యుత్ చార్జీలు 200 నుంచి వెయ్యి రూపాయల వరకు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. పెట్రోలు, డీజిల్ ధరలు అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటాయని, తాళ్లూరు మండలంలో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైంద న్నారు.



పాడి రైతులు, కూరగాయల రైతుల సమస్యల పరిష్కా రానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




### ఆండ్రాయిడ్ యూజర్ల కోసం
# 'గూగుల్ వాలెట్'

భారత్‌లోని ఆండ్రాయిడ్ యూజర్ల కోసం గూగుల్ ప్రైవేట్ డిజిటల్ వాలెట్‌ను లాంఛ్ చేసింది. ఇందులో క్రెడిట్, డెబిట్ కార్డులు, లాయల్టీ కార్డులు, గిఫ్ట్ కార్డులు, టికెట్లు, పాస్లు, ఐడీలు వంటివి సురక్షితంగా స్టోర్ చేసుకోవచ్చు. లావాదేవీలయేతర అవసరాల కోసమే ఈ వ్యాలెట్‌ను రూపొందించామని గూగుల్ తెలిపింది. మెట్రో ట్రైన్ టికెట్లు కూడా సేవ్ చేసుకునే విధంగా మెట్రో యాజమాన్యాలతో సంస్థ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

# రోజా ఏమైనా ఆస్కార్ ఆర్టిస్టా?

- వైసీపీ ఓడిపోయే తొలి సీటు నగరి
- జబర్దస్ ఆర్టిస్ట్ కిరాక్ ఆర్పీ

**విజయవాడ,మహానాడు:**
సినీ నటి, నగరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రోజాపై జబర్దస్ ఆర్టిస్ట్ కిరాక్ ఆర్పీ ఫైరయ్యారు. తమను చిన్న ఆర్టిస్టులు అనడం సరి



కాదని.. తాము చిన్న ఆర్టిస్టులైతే, రోజా ఏమైనా నేషనల్ యాక్టరా?.. ఆస్కార్ ఆర్టిస్టా? అంటూ దుయ్యబట్టారు. ఏపీలో వైసీపీ ఓడిపోయే తొలి సీటు నగరి అని వ్యాఖ్యానించారు. జూన్ 4 నాడు అందరి లెక్కలు తేలుస్తామని చెప్పారు.

# ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

- అక్రమాల నివారణకు అందుబాటులో వెబ్‌సైట్
- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి నిమ్మగడ్డ

**అమరావతి, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిపించేలా చర్యలు తీసుకోవాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి, పూర్వ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ కోరారు. గురువారం ఉదయం విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాలులో ఓటు వేసి రక్షించుకో – ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకో అన్న అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమన్వయకర్తగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి వ్యవహరించారు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవరించాలని, పోలింగ్ సిబ్బంది తగు జాగ్రత్తలతో ఎన్నికలు సక్రమంగా జరిగేటట్లు కృషి చేయాలని కోరారు. తిరుపతి, చిత్తూరులో కొందరు పోలీసు అధికారులు అత్యుత్సాహంతో ప్రజలకు ఇబ్బంది కలిగించటాన్ని ఖండిరచారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఎన్నికల అక్రమాలను నివారించడానికి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఎలక్షన్.కామ్ వెబ్‌సైట్ రూపొందించిందని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు.

### దుర్మర్గులను ఓడించాలి...

ప్రముఖ సినీ గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఓటును వజ్రాయుధంగా వాడాలని, పరమ దుర్మార్గులను ఓడిరచాలని పిలుపునిచ్చారు. లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నేడున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయాలను రూపొందించుకోలేమని ఉన్న వాటిలో మంచి ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోవాలని కోరారు. ప్రముఖ రాజనీతి శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ్య సూరి ప్రసంగిస్తూ ఉత్సాహ వంతుల్కెన పురజనుల భాగస్వామ్యంతోనే ప్రజా




స్వామ్యం వికసిస్తుందని అన్నారు. భారతదేశంలో 1927లో జరిగిన మొదటి ఎన్నికల్లో 4 శాతం మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారు. 1935లో 10 శాతం మంది, 1946లో 14 శాతం మంది, 1952లో 45 శాతం మంది, ఏపీలో 2019లో 80 శాతం మంది పాల్గొనడం హర్షణీయ మన్నారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్లో పట్టణ ఓటింగ్ 65 శాతం లోపుగా ఉందని దీన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### ఓటింగ్ శాతం పెరగాలి...

ప్రముఖ వైద్యులు జి.సమరం ప్రసంగిస్తూ ఎన్నికలు డబ్బుల పండుగగా మార్చవద్దని, అభివృద్ధి వైపు ఓటర్లు మొగ్గు చూపాలని, కొత్తగా నమోద్కెన ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు నగర ఓటర్ల ఓటింగ్ శాతం పెరగాలన్నారు. మేజర్ జనరల్ బి.వి.రావు పరమ విశిష్ట సేవ మెడల్ అవార్డు గ్రహీత ప్రసంగిస్తూ ప్రజలకు అన్ని రంగాల్లో భద్రతను కల్పించే రాజకీయ వ్యవస్థను రూపొందించుకోవాలన్నారు. అనంతరం రంగం ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాజేష్ రూపొందించిన "ఓటరు ఓటేద్దాం" అనే వీడియో సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, పెన్షనర్స్ పార్టీ సుబ్బరాయన్, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ తాతినేని శ్రీహరిరావు, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు, రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్, లోక్‌సత్తా పూర్వ అధ్యక్షుడు కామినేని పట్టాభిరామయ్య, ప్రముఖ రచయిత జి.వి.పూర్ణచం ద్, హైకోర్టు న్యాయవాది పి.రవితేజ, కోవే సంస్థ వ్యవస్థాపకులు రాధిక పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలకు ఓటేసి మోసపోవద్దు

- కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా చేసింది శూన్యం
- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌తో ప్రచారం

**సనత్‌నగర్:**
కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. గురువారం సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పాటిగడ్డ, ఎన్‌బీటీ నగర్, వికార్ నగర్, వడ్డెర బస్తీ, తబేలా తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అడుగడుగునా మంగళహారతులు, పూలమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్పొరేటర్ టి.మహేశ్వరి ఆధ్వర్యంలో వారికి క్రేన్ సాయంతో భారీ మాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎవరికి ఓటు వేస్తే మేలు జరుగుతుందో ఆలోచించి ఓటువేయాలని పిలుపునిచ్చారు. ఒకసారి గెలిపించిన కిషన్‌రెడ్డి కేంద్ర



మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గ ప్రజలకు ఏమి చేయలేదని విమర్శించా రు. కనీసం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో కూడా లేరనే విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా ప్రజలను నమ్మించి



మోసం చేసిందని ధ్వజమెత్తారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పద్మారావుగౌడ్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ టి.మహేశ్వరి, సికింద్రాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ మేడే రాజీవ్ సాగర్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రటరీ ఆరీఫ్, నాయకులు శ్రీహరి, శేఖర్, అఖిల్, అక్బర్, అజ్మత్, శ్యాంసుందర్, నధీమ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024

# ముస్లింల మద్దతు తెలుగుదేశం పార్టీకే

- టీడీపీ పాలనలోనే ముస్లింలకు రక్షణ
- చంద్రబాబును సీఎంను చేసే బాధ్యత ప్రతి ముస్లింపై ఉంది
- జమాత్ ఉలేమా ఏ హింద్ తీర్మానం

**అమరావతి, మహానాడు:**
టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఉండవెల్లిలోని ఆయన నివాసంలో జమాత్ ఉలేమా ఏ హింద్ జాతీయ అధ్యక్షుడు మౌలానా సుహైబ్ ఖాసిమి కలిశారు. ఈ ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలని జమాత్ ఉలేమా ఏ హింద్ సర్వ సభ్య సమావేశంలో తీర్మానించినట్లు చెప్పారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య విధానాలు పాటించే చంద్రబాబుకు మద్దతు తెలియజేయడం సంతోషకరమన్నారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్ది దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం హజ్ హౌస్‌లు, షాదీఖానాలు, ఉర్దూ ఘర్‌లు నిర్మించారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం మహిళల పెళ్లికి అండగా నిలిచారు. రంజాన్ తోఫాను అందించారు. విదేశీ విద్య ద్వారా వందలాది మంది పేద ముస్లిం విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించారు. మొట్టమొదటిసారి ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించారు. ఉర్దూ స్పెషల్ డీఎస్సీ ఇవ్వడంతో పాటు అబుల్ కలాం ఆజాద్ నేషనల్ యూనివర్సిటీ కోసం 200 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కర్నూలులో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. రాజకీయంగా ముస్లిం సమాజానికి తోడ్పాటు అందించారు. ముస్లింలకు స్వయం ఉపాధి కోసం మొట్ట మొదటిసారిగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను పెట్టారు. భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయడంతో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు. దేశంలోనే మొదటిసారిగా ఇమామ్, మౌజనులకు గౌరవ వేతనాలు ఇచ్చారు. ఇలాంటి ఎన్నో



సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన టీడీపీకి యావత్ ముస్లిం సమాజం వెన్నుదన్నుగా ఉంటుందని వివరించారు. అందుకే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ముస్లిం సోదరిడిపై ఉందని పిలుపునిచ్చారు. చంద్రబాబు సీఎం అయితేనే ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆకాంక్షించారు.



## అమరావతి రాజధానితో
# అభివృద్ధి వైపు అడుగులు

- మళ్లీ జగన్‌ను గెలిపిస్తే రాష్ట్రం సర్వ నాశనం
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా, లావు రుద్రమదేవి

**సత్తెనపల్లి, మహానాడు:**
రాజధాని అమరావతితో సత్తెనపల్లి ప్రాంత అభివృద్ధిని ప్రజలు కోరుకోవాలని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి లావు రుద్రమదేవి అన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలం నందిగం, కంటేపూడి గ్రామాలలో గురువారం వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్దఎత్తున వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీకి ఓటు వేయడం అంటే స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోతున్నట్లే అని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తానని నమ్మించి జగన్ మోసం చేశాడని విమర్శించారు. అమరావతి అభివృద్ధి చెందకపోవడంతో సత్తెనపల్లి నియోజకవర్గంలో భూములు, స్థలాల ధరలు గత ఐదేళ్లలో ఊహించని విధంగా పడిపోయి పేద మధ్యతరగతి జీవన ప్రమాణాలు దెబ్బతిన్నా యన్నారు. రాజధాని నిర్మాణం జరిగితే సత్తెనపల్లి ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఏపీలో శాంతిభద్రతలపై చర్చాగోష్టి

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్రంలో 2014-2024 మధ్య శాంతిభద్రతలు అన్న అంశంపై శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడ మొఘలరాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో చర్చాగోష్టి జరగనుంది. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర ఎన్నికల అధికారి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్, హైకోర్టు న్యాయవాది పడిరి రవితేజ, జన చైతన్య వేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణ రెడ్డి, ఏపీ టుమారో అధ్యక్షుడు నలమోతు చక్రవర్తి, మాలమహానాడు అధ్యక్షుడు మల్లెల వెంకటరావు, పాత్రికే యులు ఆలపాటి సురేష్, మాజీ శిశు సంక్షేమ శాఖాధికారి సుహాసిని తదితరులు పాల్గొననున్నారు. ఈ మేరకు టీమ్ స్వేచ్ఛ ప్రతినిధులు న్యాయవాది పిళ్లా యశ్విని, వ్యాపారవేత్త మొవ్వ సత్యప్రసాద్, సామాజిక కార్యకర్త పెద్ది యశస్విని ఒక ప్రకటనలో తెలిపారు.

# కోమటిరెడ్డి..చెత్త మాటలు ఆపు

- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్, మహానాడు:**
సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీట్ ది ప్రెస్‌లో మంత్రి కోమటిరెడ్డి తన ఆస్తులపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఫైర్ అయ్యారు. కోమటిరెడ్డివి చెత్త మాటలు ప్రజల కు ఉపయోగపడవని మండిపడ్డారు. పొద్దుటి మాటకు, సాయంత్రం మాటకు పొంతన ఉండద న్నారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలపై ఆయన మాట్లాడిన మాటలు గుర్తు చేసుకోవాలని హిత వుపలికారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చీడ పురుగులు ఉండడం ప్రమాదకరం. నా జీవితం తెరిచిన పుస్తకమని, మూడు తరాల ముందు.. తర్వాత కూడా విచారించుకోవచ్చన్నారు. వ్యక్తిగతంగా మాట్లాడితే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## చంద్రబాబుతోనే
# రాష్ట్ర పునర్నిర్మాణం

**టీడీపీ తెలంగాణ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన**

**పొన్నూరు, మహానాడు:**
ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని మాఫియా కేంద్రంగా మార్చారని తెలంగాణ సెటిలర్స్ ఫోరం కన్వీనర్, టీడీపీ తెలంగాణ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన విమర్శించారు. తన సొంత ప్రాంతమైన పొన్నూరుకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ పాలనలో ల్యాండ్, శాండ్, డ్రగ్స్, గంజాయికి మాఫియా కేంద్రంగా తయారైందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. తాను పొన్నూరు ప్రాంతంలో పుట్టి పెరిగానని, చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి 22 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు చెప్పారు. తన ప్రాంత సమస్యలపై స్పందించి ప్రచారం కోసం వచ్చినట్లు చెప్పారు. పొన్నూరు అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్రకుమార్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరారు.

# పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత మాది

- తెనాలి పద్మశాలీ ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని

**తెనాలి, మహానాడు:**
పద్మశాలీ పేదలకు రెండు సెంట్ల స్థలంలో ఇల్లు లేదా టిడ్కో నివాసాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటామని గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తెనాలి నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన పద్మశాలీ ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి పెమ్మసాని విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు సమస్యలపై అవగాహన లేదన్నారు.

ఈ కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు, అవ్వారు శ్రీనివాసరావు, దివి అనిత, దివి హేమంత్, పడవల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెవెలుగు బస్సులో కలెక్టర్ ప్రయాణం

- ఓటుహక్కుపై ప్రయాణికులు, సిబ్బందికి అవగాహన

**గుంటూరు, మహానాడు:**
పల్నాడు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ గురువారం ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులో ప్రయాణించారు. ముందుగా నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందికి ఓటు హక్కుపై అవగాహన కల్పించిన ఆయన అనంతరం సత్తెనపల్లి పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ప్రయాణికులతో ముచ్చటించారు.

ప్లకార్డులు ప్రదర్శించి ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.



# రజకులకు దోబీఘాట్లు, విద్యుత్ చార్జీల్లో రాయితీలు

- చిలకూరిపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:**
రాష్ట్రంలో తమ ప్రభుత్వం రాగానే రజకుల దోబీఘాట్ల నిర్మాణానికి ప్రోత్సాహం, వారికి విద్యుత్ చార్జీల్లో రాయితీలు అందిస్తామని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి





పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట రజక కమ్యూనిటీ హాలులో గురువారం రజకుల ఆత్మీయ సమావేశం ఆయనతో పాటు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తండ్రి, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

ఈసారి కూటమి ప్రభుత్వం రాగానే వారి పెండిరగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వృత్తి పనులు చేసుకునే వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కార్యక్ర మంలో రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.



# రౌడీయిజం, గంజాయి విక్రయాలు ఆపేయాలి

**వచ్చేది కూటమి ప్రభుత్వం..ఉక్కుపాదమే**
**గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని**

**తెనాలి, మహానాడు:**
రౌడీయిజాలు, గల్లీలో గంజాయి విక్రయాలు ఇకన్నైనా ఆపేయాలి. వచ్చేది టీడీపీ ప్రభుత్వం.. అన్యాయం, అరాచకాలపై



ఉక్కుపాదం మోపుతుంది. ఇప్పటిదాకా ఒక లెక్క ఇకనుంచి మరో లెక్క. అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలిలోని ఐతానగర్ నుంచి గురువారం తన పర్యటన ప్రారంభించారు. తెనాలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ముందుకు సాగారు. ఈ పర్యటనలో మాజీ మంత్రి నన్నపనేని రాజకు మారి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, టీడీపీ తెలంగాణ నాయకులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెమ్మసాని సమక్షంలో చేరికలు**

గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన 20 మంది వైసీపీ వార్డు కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు గురువారం పెమ్మసాని ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు టిడిపి కండువాలు కప్పి పెమ్మసాని ఆహ్వానించారు. డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు ఆధ్వర్యంలో వారు చేరారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024


# జైల్లో నన్ను చంపే కుట్ర చేశారు

- పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి?
- మాజీ ముఖ్యమంత్రిగా నా భూమిపై ఒక సైకో ఫోటో వేసుకోవాలా?
- బటన్ నొక్కడానికి ముఖ్యమంత్రి కావాలా?
- ఉత్తరాంధ్రపై వైసీపీ నేతల పెత్తనం ఏంటి
- రుషికొండను బోడిగుండు చేశారు
- రాష్ట్రం కోసమే మూడు పార్టీల పొత్తు
- కూటమి అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం
- విశాఖ ప్రజలను నా గుండెల్లో పెట్టుకుంటా
- విశాఖపట్నం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం:** ఎప్పుడు నా గుండెల్లో ఉండే ప్రాంతం విశాఖపట్నం. నన్ను అభిమానించిన ప్రాంతం. 2019లో అందరూ సైకో జగన్ ను నమ్మి మురిసిపోయి ఓట్ల వర్షం కురిపించారు. కానీ విశాఖపట్నం ప్రజలు విజ్ఞతతో ఆలోచించి విశాఖపట్నంలోని నాలుగు సీట్లలో తెలుగుదేశం పార్టీనే గెలిపించారు. అది మీ ముందు చూపు. 'జగన్ వస్తే రాజధాని బంద్, పోలవరం ఆగిపోతుంది. చాలా కుట్రలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ను నాశనం చేయాలనుకుంటున్నారు. బజారుకి ఒక భూకబ్జా దారుడు తయారవుతాడు. ఊరికి ఒక రౌడీ తయారవుతాడు. జాగ్రత్తగా ఉండాలని' నాడే చెప్పాను. నమస్కరించి చెప్పాను. విశాఖ ప్రజలు మాత్రం విన్నారు. మిగిలిన వారు జగన్ ను నమ్మారు. నేను చెప్పాల్సినంతగా చెప్పలేకపోయానేమో. ప్రజలను చైతన్యవంతులుగా చేయలేదేమో.

### జగన్ రెడ్డి వచ్చిన తర్వాత బాదుడే, బాదుడు

జగన్ రెడ్డి వచ్చిన తర్వాత బాదుడే, బాదుడు. గుద్దుడే గుద్దుడు. ఒక్క కుటుంబానికి మంచి జరిగిందా అని అడుగుతున్నా? 2014 లో 22.5 మిలియన్ యూనిట్లు కరెంటు లోటు ఉంటే మూడు నెలల్లో కరెంటు కోతలు అధికమించి నాణ్యమైన కరెంటు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. మిగులు కరెంటు సాధించాం. తెలుగుదేశం మరలా అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచమని చెప్పాం. కాని నా మాట వినలేదు. సమర్థవంతమైన పాలన ఉంటే కరెంట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు యూనిట్ కరెంట్ ఉత్పత్తికి రూ.6 ఖర్చు అవుతుంటే.. ప్రస్తుతం రూ.2.50కి సోలార్ పవర్ లభిస్తోంది. అసమర్థ ముఖ్యమంత్రి పాలనతో కరెంట్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపారు.

విశాఖలో ఐటెక్ సిటీకి సమానంగా మిలీనియం టవర్ నిర్మించి ఐటీని ప్రమోట్ చేసిన పార్టీ టీడీపీ. డేటా సెంటర్ విశాఖకు వచ్చి ఉంటే లక్ష మందికి ఉద్యోగాలు వచ్చుండేవి. అలాంటి విశాఖ నుంచి పరిశ్రమలు మొత్తం తరిమేసి ఈ ప్రాంత వాసులకు జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడు. లూలూ పరిశ్రమ తరమేశారు.. లూలూ వచ్చి ఉంటే టూరిజం అభివృద్ధి చెందేది. విశాఖలో వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? విశాఖలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభి.స్తోంది. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీ తంగా పెరిగాయి. చెత్త పన్ను, ఆస్తి పన్ను, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులు, పేదల బతుకులు బారంగా మారాయి.

### హుద్ హుద్ తుఫాన్ సమయంలో మీకు అండగా ఉన్నా

జగన్ లాంటి అహంకారి, సైకో లాంటి వ్యక్తిని నా జీవితంలో చూడలేదు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపితే బుల్డోజర్లతో వారి ఆస్తులను ధ్వంసం చేసే స్థితికి వచ్చారు. ఎంవీఎస్ మూర్తి గారు స్థాపించిన గీతం యూనివర్సిటీకి నేనూ కూడా పూర్తిగా సహ కరించా. లాభాల కోసం నిర్మించిన సంస్థ కాదు గీతం..ఎన్జీవో ఆర్గనైజేషన్. దేశంలోనే అత్యున్నమైన యూనివర్సిటీల్లో గీతం యూనివర్సిటీ ఒకటి. అలాంటి గీతం యూనివర్సిటీని బుల్డో జర్లతో ప్రహరీ గోడలు పగలకొట్టే పరిస్థితికి వచ్చారంటే జగన్ రెడ్డి ఎంత దుర్మార్గుడో ప్రజలు ఆలోచించుకోవాలి. విశాఖను హుద్హు తుఫాన్ ముంచెత్తిన సమయంలో హుటాహుటినా వచ్చి సహాయ కార్యక్రమాలు చేశాం. తుఫాన్ తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది.. నేను రాలేను అని తెలిసి కూడా బయలుదేరి ఈ ప్రాంతానికి వచ్చా.

పది రోజుల పాటు విశాఖలోనే ఉండి తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజానీకానికి ఆదుకోని వారికి కొండంత ధైర్యం వచ్చిన తర్వాతనే హైదరాబాద్ వెళ్లా. హుద్ హుద్ తుఫాన్ ముందు విశాఖ.. హుద్హు తుఫాన్ విశాఖ అభివృద్ధి అనే విధంగా కష్టపడి పనిచేశాం. విశాఖను స్మార్ట్ సిటీగా తయారు చేయాలని ముందుకు పోయాం. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో సైతం తొమ్మిది సంవత్సరాలు విశాఖ అభివృద్ధిపై దృష్టి సారించా. హుద్ హుద్ తర్వాత మూడ్రోజులకు ప్రధాని మోదీ వస్తే.. మీరు నాపై చూసిన అభిమానానికి ఆయన అశ్చర్యపోయారు. ఇంత విపత్తు జరిగినప్పటికీ.. మీపై వారికి ఉన్న నమ్మకం చూసి అభినందించారు. మీ అభిమానాన్ని నేను కూడా ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయకుండా రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశా.

దీపావళి పండుగ వచ్చినప్పటికీ నష్టం వాటిల్లుతుందని క్రాకర్స్ కాల్చవద్దని పిలుపునిచ్చిన సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. నా మాటకు విలువనిచ్చి ఒక్క టపాకాయ కూడా కాల్చకుండా పండగ చేసుకున్న ఘనత విశాఖ వాసులది. మీలో



ఉన్న క్రమశిక్షణ, మంచితనాన్ని నా జీవితంలో ఎన్నడూ మరచిపోలేను. విశాఖ ఈస్టన్ డివిజన్ పవర్ కంపెనీ పరిధిలో బిల్లులు సక్రమంగా చెల్లించిన ఘనత ఈ ప్రాంతవాసులకే దక్కుతుంది. వందకు వంద శాతం ఈ ప్రాంత ప్రజలు కూటమికి వేయాలి.

### కూటమి అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో ఉద్యోగస్తులు ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలో నిలబడి మరీ ఓట్లు వేశారు. దాదాపు 90 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నమోదైంది. ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించేవాళ్లం. రూ.16 వేల కోట్ల లోట్ బడ్జెట్? లో రాష్ట్రం ఉన్నప్పటికీ తెలంగాణతో సమానంగా 43 శాతం పి?ట్మెంట్ ఇచ్చిన పార్టీ టీడీపీ. ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగస్తులను గౌరవించాలనే ఉద్దేశంతోనే పిట్మెంట్ ఇచ్చాం. వైసీపీ పాలనలో వారి డిమాండ్ల సాధన కోసం ఉద్యోగస్తులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలపలేని పరిస్థితి నెలకొంది.

ఎవరైన ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారు. ప్రశ్నించిన ఉద్యోగులను సస్పెండ్ చేయడమో, రిజర్వ్ లో పెట్టడమో లేక జీతాలు కూడా ఇవ్వకుండా వేధించే పరిస్థితికి వచ్చారు. ప్రభుత్వంపై కసితో ఉద్యోగస్తులందరూ వన్సై డ్ గా పోస్టల్ బ్యాలెట్లో ఓట్లేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. పోస్టల్ బ్యాలెట్? లో 70 నుంచి 80 శాతం కూటమికే ఓట్లేశారు. కొన్నిచోట్ల వైసీపీ నాయకులు ఉద్యోగస్తులకు రూ.5 వేలు డబ్బులిస్తే.. వాటికి మరికొంత కలిసి కూటమి అభ్యర్థులకు ఇచ్చారంటే గెలుపు కూటమిదేనని.. గెలుపు ఎవరూ ఆపలేరని అర్థం చేసుకోవాలి.

మంచి వ్యక్తి అయిన విష్ణుకుమార్ రాజు రౌడీపై పోరాడుతున్నారు. ఈ పోరాటానికి ప్రజల అండ అవసరం.. విష్ణుకుమార్ రాజును గెలిపించాలి. ఎన్నికల సమయం దగ్గర పడింది. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలి. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రతి ఒక్కరూ పవిత్రమైన కర్తవ్యాన్ని పూర్తి చేయాలి. మంచి వ్యక్తులను ఆశీర్వదిస్తే మీకు భవిష్యత్తు ఉంటుంది. 2014లో జగన్ తల్లి విజయమ్మను ఓడించిన పంపిన ఘనత విశాఖ వాసులది.

### రాజమండ్రి జైల్లో నన్ను అంతమొందించే ప్రయత్నం చేశారు

రాజమండ్రి జైల్లో నన్ను చంపడానికి చాలా ప్రయత్నాలు చేశారు. అయినా నేను భయపడలేదు. భగవంతుడు రాసిపెడితే ఏదైనా జరగుతాదని..తప్పుచేయలేదు..కాబట్టే ధైర్యంగా ఉండాలని ముందుకు పోయా. డ్రోన్ లు పంపారు. నన్ను చంపడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేశారు. సొంత ఎంపీ రఘురామకృష్ణం రాజు ప్రభుత్వ చర్యలను విమర్శిం చాడని ఆయనను అరెస్టు చేసి పోలీసు కస్టడీలో టార్చర్ పెట్టారు.

రఘురామకృష్ణరాజును కొడుతుంటే జగన్ రెడ్డి వీడియోలు చూసి ఆనందపడ్డాడు. ఈ ఆనందాన్ని ఏమనాలి? మీ జీవితాల్లో ఎప్పుడైనా చూశారా? రఘురామకృష్ణం రాజుకు సీటు ఇచ్చే విషయంలో ఎంపీ సీటు ఇవ్వలేకపోతే..ఆయనకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి ఆదుకున్నాం. ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి.

విశాఖ వాసుల మంచితనం నాకు తెలుసు. రాష్ట్రంలో అరాచకాన్ని పూర్తిగా నివారించేందుకు ఇక్కడ మంచే శ్రీకారం చుట్టాలి. మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి. కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రి అయ్యేది నరేంద్ర మోదీ. ఎవరికీ అనుమానాలు వద్దు. మన రాష్ట్రంలో రూ.13 లక్షల కోట్లు అప్పులు తెచ్చి వ్యవస్థలను పతనం చేశారు. శాంతిభద్రతలు పతనమైపోయాయి. ఉద్యోగాలు లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. కేంద్రంలో మోదీ గ్యారెంటీలు ఉన్నాయి.

### సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ

సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన పార్టీ తెలుగుదేశం. వంద సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం. అన్న క్యాంటీన్లను రద్దు చేశాడు. నేడు విదేశీవిద్య, రంజాన్ తోఫా, చంద్రన్న బీమా లు ఉన్నాయా? పేద పిల్లలకు ఎన్నో కార్యక్రమాలు తీసుకొస్తే వాటన్నింటిని రద్దు చేశాడు. బటన్ నొక్కడానికి ముఖ్యమంత్రి కావాలా? మన ఇంట్లో బామ్మను పెట్టి బటన్ ను నొక్కమంటే నొక్కుతూనే ఉంటుంది. ఉద్యోగాలు ఇవ్వడానికి, రోడ్లు వేయడానికి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి, కరెంటు కోతలు లేకుండా చేయడానికి, శాంతి భద్రతలు అదుపు చేయడానికి ముఖ్యమంత్రి కావాలి. మాట్లాడితే బటన్ నొక్కుతున్నానని చెబుతున్నాడు.

### రుషికొండను బోడిగుండు చేశారు

రుషికొండ బోడిగుండు అయ్యిందా లేదా? విలాసవంతమైన జీవితానికి అలవాటుపడిన జగన్ రెడ్డి హైదరాబాద్ లో లోటస్ పాండ్, బెంగుళూరు, కడప, విజయవాడ తాడేపల్లిలలో ప్యాలెస్ లు కట్టుకున్నాడు. చివరకు విశాఖపట్నంలో రూ.500 కోట్లు ఖర్చు పెట్టి రుషికొండపై ప్యాలెస్ కట్టాడు. మీరు ఆ ప్యాలెస్ ను చూశారా? మిమల్ని ఆ ప్యాలెస్ లోకి రానిచ్చారా? నేను, పవన్కళ్యాణ్లు వస్తే మమల్ని పోకూడదని అడ్డుకున్నారు. వీళ్ల అబ్బసొమ్మా విశాఖపట్నం. జగన్రెడ్డికి విపరీతమైన అహం కారం. రుషికొండపై కట్టింది టూరిజం గెస్ట్ హౌస్ అని చెబుతు న్నాడు. రూ.500 కోట్లు పెట్టి గెస్ట్ హౌస్ ఎవరైనా కడతారా?

### ఉత్తరాంధ్రపై వైసీపీ నేతల పెత్తనం ఏంటి

రాష్ట్రంలో ఖనిజ సంపద దోచేశారు. స్థానికంగా ఉండే వారికి ఇక్కడ మైనింగ్ పై పెత్తనం ఉందా? ఇసుక దోచేశారు. ఇక్కడ విజయసాయి రెడ్డి పెత్తనం ఏంటి. విజయసాయి రెడ్డి ట్రాన్స్ ఫర్ అయ్యి సుబ్బారెడ్డి వచ్చాడు. అంటే మీరు తప్ప ఉత్తరాంధ్రలో ఎవరు లేరా? ఉత్తరాంధ్ర ప్రజల పెత్తనం ఉండాలి కానీ, వైకాపా నాయకులు పెత్తనం ఏంటి? కేవలం విశాఖలోనే రూ.40 కోట్ల ఆస్తులను కబ్జా చేసిన సైకో గ్యాంగే సాయిరెడ్డి, సుబ్బారెడ్డిలు. వీటిన్నింటిపై చర్యలు తీసుకుంటాం.

### పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి?

మీ ఆస్తి మీ పేరున ఉండాలి. కానీ, ఈ భూమి పత్రాలపై జగన్ బొమ్మ ఏంటి. మీ భూమి పత్రాలపై ఆయన బొమ్మ వేసుకుంటే మీకు కోపం రావడం లేదా? ఎప్పుడైనా ఇలాంటి పత్రాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండాలి. రాజముద్రను తీసివేసి జగన్ రెడ్డి తన బొమ్మ వేసుకున్నాడంటే ఎంత అహంకారమో ఆలోచించండి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే ప్రభుత్వ రాజముద్రతో మీ భూమి పత్రాలు మీకిస్తా. జగన్ రెడ్డి ఇచ్చిన ఈ చిత్తు కాగితాలను చింపి చెత్తబుట్టలో వేద్దాం. ఈ విషయాన్ని ప్రతీ ఇంటికి మీరే చేర్చాలి.

మన భూములను సైకో కొట్టేయాలని చూస్తున్నాడు. జగన్ రెడ్డి కొత్తగా ఒక చట్టం తీసుకొచ్చాడు. అది ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కాదు..జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు. ఈ చట్టం ద్వారా మీ భూమికి జిరాక్సు కాపీలు మీకిచ్చి ఒరిజినల్ పత్రాలు ఆయన దగ్గర పెట్టుకుంటాడంట. బ్యాంకులకు జిరాక్సు కాపీలు ఇస్తే ఒప్పుకుంటాయా? అమ్ముకోవడానికి, రుణాలు తెచ్చుకోవడానికి మీకు వీలుంటుందా? మీ భూమి పత్రాలకు అమెరికాలో ఒక ప్రైవేటు వ్యక్తిని ఓనర్ గా పెడుతాడంట. మీ భూములను మీరు అమ్ముకోవాలంటే జలగ జగన్ పర్మిషన్ అవసరం.

ఇక్కడ ఆయన గుమస్తా..సజ్జలను పెట్టుకుంటాడు. మీరు అమ్ముకోవాలంటే ఆ గుమస్తా పర్మీషన్ కావాలి. మీ భూములపై వేరే వారికి పెత్తనం ఇస్తుంటే అది సమంజసమేనా అని అడుగుతున్నా? మీ భూములకు శాశ్వత పత్రాలు ఉంటేనే వాటిని తారుమారు చేస్తున్నారు. ఇప్పుడు మీ భూములకు చెందిన ఒరిజినల్ పత్రాలు వారి వద్ద ఉంటే మీ భూముల పరిస్థితి ఏమిటీ? అందుకే కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై రెండో సంతకం చేస్తాను. జగన్ రెడ్డి మీకందరికి ఉరివేయాలని చూశాడు. మీరందరు కలిసి మే13 తేదీన జగన్ రెడ్డికి ఉరివేయాలి. ఒక మాజీ ముఖ్యమంత్రిగా నా భూమిపై ఒక సైకో ఫోటో వేసుకోవాలా? జగన్ రెడ్డికి ఎంత ధైర్యం. అందుకే ప్రమాదాన్ని గుర్తించండి.

. విశాఖ రైల్వే జోన్ కు పనికిమాలిన భూమి ఇచ్చి తిరిగి ప్రధానిపై ఎదురుదాడి చేస్తున్నాడు. బొత్స నీ స్థాయి ఎంత? ప్రధానిపై మాట్లాడుతావా? బొత్సకు బొచ్చు ఊడిపోతుంది. నీ తమ్ముళ్లు ఇద్దరు ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్, ఈయన మంత్రి, మరలా ఇక్కడ తన సతీమణిని తీసుకొచ్చారు. అంటే ఉత్తరాంధ్రపైన మీ కుటుంబ పెత్తనం ఏంటి? సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డిలు ఈ ప్రాంతాన్ని దోచేస్తే..కమీషన్ కోసం ఒక్క మాట మాట్లాడలేదు.

నా వల్ల హైదరాబాద్ బాగుపడిందని నా మనస్సులో ఎప్పటికీ తృప్తి ఉంటుంది. చెయ్యని తప్పుకు నన్ను జైల్లో పెట్టి హింసించారు. నేను జైల్లో ఉన్నప్పుడు 83 దేశాల్లో నా కోసం పోరాడారంటే, రాష్ట్రమంతా పోరాడంటే.. దానికంటే ఒక నాయకుడిగా నేను ఏమి కోరుకోగలను. 13వ తేదీ ప్రతి ఒక్కరూ ఓటేస్తామని, తద్వారా మార్పుకు నాంది పలుకుతామని హర్షాన్ని, ఆమోదాన్ని, సంకల్పాన్ని తెలియజేయాలి. అందరిలో చైతన్యం తీసుకొచ్చి ప్రతిఒక్కరితో ఓటు వేయించండి. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో విష్ణుకుమార్ రాజును గెలిపించాలి. . విశాఖ ఎంపీ అభ్యర్థి భరత్ గత ఎన్నికల్లోనే ఎంపీ అవ్వాల్సింది.. కొద్దిపాటి ఓట్లతో మిస్సయ్యాడు.

ఈ రాష్ట్రంలో పరిస్థితి చూశాక సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ.. వైసీపీ కారణంగా లాభం లేదని ఎమ్మెల్సీకి రాజీనామా చేసి జనసేనలో చేరిన వ్యక్తి వంశీ. విశాఖ సౌత్లో గాజు గ్లాసుకు ఓటేసి వంశీకి భారీ మెజార్టీతో గెలిపించాలి. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని సంకల్పించిన పవన్ కళ్యాణ్ జనసేన సీట్లు గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరుతున్నా. అనుభవజ్ఞుడైన గంటా శ్రీనివాసరావు భీమిలి నుంచి పోటీ చేస్తున్నారు. గంటా శ్రీనివాసరావు గెలుపు తథ్యం. ఎప్పుడూ ప్రజల్లోనే ఉండే వెలగపూడి రామకృష్ణబాబు అందరివాడు. అందరి మనిషి. విశాఖ ఈస్ట్లో సైకిల్ గుర్తుకు ఓటేసి రామకృష్ణ బాబును భారీ మెజార్టీతో గెలిపించాలి. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన గణబాబును విశాఖ వెస్ట్ నుంచి సైకిల్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.







# మంగళగిరిలో నారా లోకేష్‌కే ప్రజా మద్దతు

- భారీ మెజార్టీతో గెలుపు ఖాయం
- నియోజకవర్గ రూపురేఖలు మారుస్తారు
- భవిష్యత్ తరాల కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి
- ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్ కుటుంసభ్యులు
- పాల్గొన్న నందమూరి సుహాసిని, గారపాటి శ్రీనివాస్

**మంగళగిరి టౌన్:** మంగళగిరి నియోజకవర్గంలో ప్రజా మద్దతు యువనేత లోకేష్‌కే ఉందని, భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని నారా లోకేష్ కుటుంబసభ్యులు ధీమా వ్యక్తం చేశారు. నారా లోకేష్‌కు మద్దతుగా మంగళగిరి పట్టణం 16, 18 వార్డుల్లో గురువారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు వారికి ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సూపర్-6 కార్యక్రమాలను వివరించారు. చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### చంద్రబాబు విజన్‌తో అభివృద్ధి: నందమూరి సుహాసిని

నందమూరి సుహాసిని మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నార న్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఓటు అమూల్యమైందని పేర్కొన్నారు. ప్రజల భవిష్యత్‌తో పాటు వారి పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కూటమి ప్రభుత్వం విజయం సాధించాల న్నారు. చంద్రబాబునాయుడు విజన్ అందరికీ తెలుసని, సైబరా బాద్‌ను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుం దున్నారు. నేడు ప్రపంచ పటంలో హైదరాబాద్ నిలిచిందంటే ఆయన ముందు చూపే కారణమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపిం చాలని కోరారు. అప్పుడే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశా లతో పాటు ప్రజలకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతుందన్నారు. మంగళగిరిలో కూటమి అభ్యర్థి నారా లోకేష్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

### కూటమి ప్రభుత్వంతోనే మహిళా సంక్షేమం

రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ద్వారానే మహిళా సంక్షేమం సాధ్యమని సుహాసిని పేర్కొన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 అందించడంతో పాటు తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏడాదికి ఉచి తంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడిరచారు. చంద్రబాబునాయడు డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళలను శక్తివంతంగా తయారు చేశారని, కూటమి ప్రభుత్వంలోనూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలిపారు.

### ఐదేళ్లుగా అధికారంలో లేకున్నా కార్యక్రమాలు: గారపాటి

ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌కు మద్దతుగా మూడురోజులుగా కుటుంబ సభ్యులం ఎన్నికల ప్రచారం చేస్తున్నామన్నారు. తప్ప కుండా భారీ మెజార్టీతో గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా అధికారంలో లేకపోయినా లోకేష్ ఎన్నో అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, వైద్య, విద్య, ఇతర కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. మంగళగిరి నియో జకవర్గ రూపురేఖలు మార్చి అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లా లంటే ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్, పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, డి.కవిత ప్రసాద్, డి.ప్రసా ద్, గౌరినేని చంద్ర, గౌరినేని శాంతి, వల్లూరిపల్లి దుర్గాప్రసాద్, వల్లూరిపల్లి శారద, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024



# రాక్షస ప్రభుత్వాన్ని పారదోలండి!

- అరాచక సర్కారును సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోండి
- కురగల్లు రచ్చబండ సభలో నారా భువనేశ్వరి పిలుపు

మంగళగిరి,మహానాడు:

రాష్ట్రంలో ఎవరూ భయపడుతూ బతకకూడదు, గత అయిదేళ్లుగా వేధించిన వైసిపి రాక్షప్రభుత్వానికి ఈనెల 13న జరిగే



ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని నారా భువనేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కురగల్లులో తనయుడు లోకేష్ తో కలసి రచ్చబండ సభలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.... టిడిపి అధినేత చంద్రబాబునాయుడును 53రోజులు జైలులో పెట్టినపుడు మహిళలంతా నాకు అండగా నిలిచారు. వారి స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. గత అయిదేళ్లుగా అరాచక ప్రభుత్వం ప్రజలను ఎన్నో అవస్థలు పెట్టింది, స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు ఓటుతోనే వస్తాయి, అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలి. గత అయిదేళ్లుగా ఎంతోమంది కార్యకర్తలు తమ జీవితాన్ని త్యాగం చేశారు.

ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడారు, కొందరు నాయకులు వెళ్లిపోయినా కేడర్ వెన్నంటి మమ్మల్ని ముందుకు నడిపించారు, వారి కష్టాన్ని మర్చిపోం, వారందరినీ కన్నబిడ్డల్లా చూసుకునే బాధ్యత నాది. ముఖ్యమంత్రి అంటే కేవలం బటన్ నొక్కడమే కాదు, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలి. రాష్ట్రవిభజన తర్వాత ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించారు.

ఇప్పటి పరిస్థితుల్లో కుటుంబానికి తండ్రిలా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు కావాలి. మీ ఓటుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం, రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో పోటీచేస్తున్న లోకేష్ ను స్థానిక ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనేశ్వరి కోరారు.



# ఎన్నికల వేళ మంగళగిరిలో వైసీపీకి భారీ షాక్!

- లోకేష్ సమక్షంలో టిడిపిలోకి 260 కుటుంబాలు
- ఇసుక, గ్రావెల్‌లో దోచిన సొమ్ముతో ఓటర్లకు ప్రలోభాలు

ఉండవల్లి,మహానాడు:

ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గ అభివృద్ధికి కలిసి రావాలన్న నారా లోకేష్ పిలుపుతో వైసీపీ నుంచి 260 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన గుంటి ప్రతాప్, మునగాల రమేష్, వంగర హనుమంతరావు ఆధ్వర్యంలో 200 చేనేత కుటుంబాలు, మంగళగిరి పట్టణం వకుళాదేవి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, బాపనయ్య నగర్ 28 వ వార్డుకు చెందిన దిడ్ల సత్యానందం ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, మంగళగిరి రూరల్ మండలం నీరుకొండ గ్రామం నుంచి తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 15 మంది టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో నన్ను ఓడించాలని రూ.300 కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఈ డబ్బు ఎన్నికలకు ముందు ఖర్చుపెట్టి ఉంటే పేదలకు ఇళ్లు, తాగునీరు అందేవి. ఇసుక, గ్రావెల్ లో దోచుకున్న ప్రజాధనంలో పది శాతం ఖర్చుపెట్టి ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. అదంతా మన డబ్బే. ఎక్కడున్నా నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుంది.

ప్రధాని వచ్చినప్పుడు కూడా మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించా. ఎయిమ్స్ నీటి సమస్యను ప్రధాని దృష్టికి తీసుకెళ్లా. దశాబ్దాలుగా ఉన్నవారు సమస్యలు పరిష్కరించలేదు. దొడ్డి దారిలో డబ్బులు సంపాదించి ఓట్లు కొనుగోలు చేసేందుకు నేను రాలేదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా. నీతి, నిజాయతీలతో పనిచేస్తా. 53,500 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపిస్తే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని లోకేష్ చెప్పారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఉద్యోగాలు

- సినీనటుడు నారా రోహిత్
- మడకశిర, పుట్టపర్తిలో ప్రచారం

మడకశిర,మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలం గుడిబండ, నీలకంఠా పురం, పుట్టపర్తి నియోజకవర్గంలో బీడుపల్లె తండాలో సినీ నటుడు నారా రోహిత్ పర్యటించారు. ఈ సందర్భంగా నీలకంఠాపురంలో యువతతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ జిల్లాకు ప్రపంచ ప్రఖ్యాత పరిశ్రమ కియా మోటర్స్ వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ జిల్లాలకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదు చంద్రబాబు సీఎం అయితేనే పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఎంఎస్ రాజు పేరులోనే మడకశిర ఉంది. ఐదేళ్లలో సైకో ముఖ్యమంత్రి మీద ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు ఎంఎస్ రాజు. ఏ తప్పు చేయకపోయినా 55 అక్రమ కేసు బనాయించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం.ఎస్.రాజు, ఎంపీ



అభ్యర్థిగా పార్థసారథిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమేల తిప్పేస్వామి, శత జయంతి ఉత్సవాల కన్వీనర్ అట్లూరి నారాయణరావు తాడికొండ సాయికృష్ణ పాల్గొన్నారు.

# కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా!

- నా మెజారిటీ తగ్గించేందుకు 300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి ది పనులు ప్రారంభిస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

మంగళగిరి,మహానాడు:

రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో తాను మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక కుప్పం నియోజకవర్గంతో పోటీపడి మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. గత పదిరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా యువగళం సభల్లో పాల్గొంటూ నియోజకవర్గానికి దూరంగా ఉన్న లోకేష్... గురువారం తల్లి భువనేశ్వరితో కలిసి కురగల్లు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇప్పుడు కుప్పం, హిందూపూర్, మంగళగిరి నియోజకవర్గాల నడుమ పోటీనడుస్తోంది. ఎక్కువ మెజారిటీ ఎక్కడ వస్తుందనే విషయంలోనే మా మధ్య ప్రధాన పోటీ నెలకొందని లోకేష్ చమత్కరించారు. ఇక్కడ చేపట్టిన 29 అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కుప్పంలో కూడా అమలుచేయాలని అమ్మ కోరుతున్నారు. అయిదేళ్లుగా సొంత కుటుంబసభ్యుడిలా నియోజకవర్గ ప్రజలకు వెన్నంటి నిలచి సేవలందించాను. పాతికేళ్లు అధికారం అనుభవించిన మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకృష్ణారెడ్డి నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10శాతమైనా చేశారా? కురగల్లు ప్రజలు ఆర్కేకు మెజారిటీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజల ఇళ్లపైకి పొక్లయినర్లు పంపాడు, ఆ సమయంలో నేను కోర్టుకువెళ్లి స్టేతెచ్చి ప్రజలకు అండగా నిలిచాను. ఎమ్మెల్యే ఆర్కే అయిదేళ్లుగా నియోజకవర్గాన్ని గాలికొదిలేశారు.








## మూడుముక్కలాటతో అమరావతి నాశనం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడుముక్కలాటతో అమరావతిని సర్వనాశనం చేశారు. రాష్ట్రం కోసం భూములిచ్చిన రైతులకు కనీసం కౌలు డబ్బు కూడా అందించకుండా ఇబ్బంది పెట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం, మంగళగిరి బిడ్డలకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం. గత ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ లో నేను ఏర్పాటుచేసిన పై కేర్ సాఫ్ట్వేర్ కంపెనీలో 580మంది పనిచేస్తున్నారు. నన్ను మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంత అభివృద్ధి చేస్తానో ఆలోచించండి. పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం. కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్ గా మారుస్తా.

## ఓటుకు 10వేలు ఇస్తారట... అదంతా మీడబ్బే

మంగళగిరిలో నా మెజారిటీ తగ్గించేందుకు జగన్ 300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు, ఓటుకు 10వేలు ఇస్తారట, తీసుకోండి... అదంతా మీ డబ్బే. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసి చార్జీలు, ఇసుక, మద్యం, పెట్రోలు, డీజిల్, ఇంటిపన్ను, చెత్త పన్ను వంటి రకరకాల పేరుతో జగన్ ఒక్కో కుటుంబం నుంచి రెండున్నర లక్షలు కొట్టేశారు. అందులో పదిశాతం దోపిడీ సొమ్ము ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారు. బిడ్డల భవిష్యత్ మీ ఓటుపైనే ఆధారపడి ఉంది. మరోమారు మాయమాటలు నమ్మి మోసపోవద్దు. పనిచేయడానికి, ప్రజలకు సేవ చేయడానికే వచ్చా. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా. మరో 40ఏళ్లు రాజకీయాల్లో ఉండాలని వచ్చా. అయిదేళ్ల తర్వాత మీతో శబాష్ అన్పించుకుంటా, రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

## బిడ్డల భవిష్యత్తుకు లోకేష్‌ను గెలిపించండి: సుహాసిని

ఇక్కడి పరిస్థితులు చూశాక అయిదేళ్లుగా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్థమవుతోందని శ్రీమతి నందమూరి సుహాసిని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చాక నాశనం చేసింది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. ఇక్కడ చదువుకున్న పిల్లలు ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం యువనేత లోకేష్ ను ఎన్నికల్లో ఆశీర్వదించండి. రాబోయే మూడురోజులే కీలకం, మంగళగిరిలో పసుపుజెండా ఎగరాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల భూములు కొట్టేయడానికి వైసిపి పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఈసారి తేడా జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఉండదు. చంద్రబాబు మాదిరే లోకేష్ కూడా విజన్ ఉన్న వ్యక్తి. ఆయనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని సుహాసిని అన్నారు.

## యువనేత దృష్టికి కురగల్లు వాసుల సమస్యలు

ఈ సందర్భంగా కురగల్లు రైతులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ అందించాలి, దీర్ఘకాలంగా పెండింగ్ లో పెట్టిన కౌలు బకాయిలు ఇప్పించాలి. శ్మశానవాటిక లేక ఇబ్బంది పడుతున్నాం. చనిపోయిన వారికి గౌరవప్రదంగా అంతిమ సంస్కా రాలు నిర్వహించలేకపోతున్నాం. స్కూలు భవనం శిథిలావస్థకు చేరుకుంది. దేవాలయంలో విద్యార్థులు చదువుకుంటున్నారు. టిడ్కో ఇళ్లను సకాలంలో అందించకపోవడంతో వడ్డీలకు చక్రవడ్డీలు పెరిగి అధిక భారం పడుతోంది, విముక్తి కల్పించాలి. గ్రామంలో ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన ఇళ్లకు వెళ్లే రోడ్డు మాయమైంది, సరైన రోడ్డులేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని చెప్పారు.

యువనేత లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో రాజధానిరైతులకు కౌలు బకాయిలు చెల్లిస్తాం. భూసేకరణ చేసి దామాషా ప్రకారం శ్మశానానికి స్థలం కేటాయిస్తాం. గ్రామంలో నూతన స్కూలు భవనాన్ని నిర్మిస్తాం. కబ్జాకు గురైన రోడ్డును తిరిగి ఏర్పాటుచేస్తాం. అధికారులతో మాట్లాడి టిడ్కో లబ్ధిదారుల సమస్య పరిష్కరిస్తాం. ఎసైన్డ్,కొండ పోరంబోకు ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిస్తాం. అండర్ గ్రౌండ్ భూగర్భ డ్రైనేజి, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత లోకేష్ కోరారు.

## లోకేష్ దృష్టికి నిడమర్రు ప్రజల సమస్యలు

నిడమర్రులో జరిగిన రచ్చబండలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని వితంతు పెన్షన్ కట్ చేశారు, కురగల్లు, నిడమర్రు రైతులకు జరీబు రైతులకు మాదిరి ప్యాకేజి ఇవ్వాలి. మంగళగిరికి ఐటి కంపెనీలు తీసుకురావాలి. పసువుల హాస్పటల్ కు డాక్టర్ ను నియమించాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాసుపత్రిని 10పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని విన్నవించారు.

యువనేత లోకేష్ స్పందిస్తూ... కొర్రీలతో నిలిపివేసిన పెన్షన్లను తిరిగి అందజేస్తాం. 3వేల పెన్షన్ ను 4వేలకు పెంచుతాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం. మంగళగిరికి ఐటి కంపెనీలు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పశువుల హాస్పటల్, ప్రభుత్వాసుపత్రి విస్తరణ అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



10

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 10, మే 2024

# జగన్‌కు తన ఓటమి అర్థమైంది

- ఈసారి ఓటు... ప్రజల కోసం ప్రజలే వేసుకునే ఓటు
- భవిష్యత్తును ఆలోచించి కూటమికి ఓటు వేయాలి
- వైసీపీ పాలనలో రాష్ట్రం వెనక్కు వెళ్లిపోయింది
- మైనార్టీల భద్రత, భరోసాకు కూటమిది హామీ
- ప్రజల కోసం తిరుగుతుంటే ఎంతో ఆనందంగా ఉంది
- దెబ్బ ఓ వైపు తగిలితే మరో వైపు బ్యాండేజీ వేసుకునే పెర్ఫామెన్స్ నాయకులను నమ్మకండి
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వారాహి విజయభేరీ సభలో పవన్ కళ్యాణ్

**విజయవాడ, మహానాడు:**

'జగన్‌కు తన ఓటమి అర్థం అయింది. ఏం చేయాలో తెలియక గొంతు నుంచి బేల మాటలు వస్తున్నాయి. స్వరంలో వణుకు మొదలైంది. ప్రతిపక్షాలన్నీ కలిసి తనను ఓడించడానికి వస్తున్నాయని ప్రజల దగ్గర సింపతీ పొందాలని మాట్లాడు తున్నాడు. ప్రతిపక్షాలన్నీ నీపై విజయం సాధించడానికే



వస్తాయి. నిన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని మరింత నాశనం చేయడానికి ప్రతిపక్షాలు లేవ'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.

రాష్ట్రంలో ఇష్టానుసారం అధికారులను బదిలీ చేస్తున్నారని జగన్ మొత్తుకుంటున్నాడు... అధికారులు బదిలీ కావడానికి జగన్ చేసిన తప్పులే కారణమని తెలిపారు. స్వామి భక్తిని చాటి, విధ్వంసానికి సహకరించిన అధికారులను నిబంధనల ప్రకారం ఎన్నికల కమిషన్ బదిలీలు చేస్తుంది... ఆ విషయం జగన్ కు తెలియదా..? అని ప్రశ్నించారు. జగన్ పాలనలో స్థానిక ఎన్నికల్లో వైసీపీ చేసిన విధ్వంసం రాష్ట్ర ప్రజలు మర్చిపోలేద న్నారు. ఇప్పుడు జగన్‌కు తన ఓటమి కళ్ల ముందు కనిపిస్తుంటే, ఏం మాట్లాడాలో తెలియక ప్రజల ముందు పశ్చాత్తాపం మాటలు, సింపతీ డైలాగులు కొడుతున్నాడని అన్నారు.

గురువారం సాయంత్రం విజయవాడ పశ్చిమ నియోజక వర్గం పరిధిలో జరిగిన వారాహి విజయభేరీ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "వైసీపీ నాయకులు గత అయిదేళ్లలో చేయని అరాచకం లేదు. తిట్టని బూతు లేదు. ఆఖరికి మాజీ ముఖ్యమంత్రి సతీమణి అని చూడలేదు.. సగటు మహిళా ప్రజాప్రతినిధులు అని చూడలేదు. రోడ్లపై నుంచి బయటకు వచ్చే మహిళలను వదల్లేదు. వీరి రౌడీయిజానికి రాష్ట్రంలోని అన్ని వర్గాలు బాధితులే. అలా గత అయిదేళ్లలో రెచ్చిపోయిన ప్రతి వైసీపీ రౌడీలకు చెబుతున్నాను. మీరు వచ్చే ఎన్నికల్లో ఓడిపోబోతున్నారు. ఇకనైనా మీ దురాగతాలు ఆపండి. మీరు చేసిన ప్రతి విషయం మాకు గుర్తుంది.

అంబేద్కర్ గారు చెప్పినట్లు పాలించేవాడికి మనసు లేకపోతే మీరిచ్చిన అధికారం ఎందుకు పనికిరాదు. ముస్లిం మైనార్టీలకు ఈ దేశం మీద హక్కుంది. ముస్లిం మైనార్టీల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగితే మొదట ముందుకు వచ్చి పోరాడేది పవన్ కళ్యాణ్. దేశ సమగ్రత కోసం ఆలోచనలు, జాతీయ భావాలు ఉన్నవాడిని. కూటమి ప్రభుత్వం వస్తే మైనార్టీలకు భద్రత ఉండదని జగన్ విష ప్రచారం మొదలుపెట్టాడు. నేను ఓటు బ్యాంకు పాలిటిక్స్ చేయను. ప్రధాని మోదీ గారు సైతం ముస్లిం మైనార్టీల కోసం ఆలోచించే నాయకుడు. హజ్ యాత్రకు భారత్ దేశం నుంచి అధికంగా వెళ్లాలని సౌదీ రాజుతో ప్రత్యేకంగా మాట్లాడారు. దీంతో ముస్లింల పవిత్ర హజ్ యాత్రకు దేశం నుంచి చాలామంది వెళ్తున్నారు.

18 లక్షల మంది ముస్లిం మైనార్టీలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపకార వేతనాలు అందిస్తోంది. వారి ఉన్నతికి ఎప్పటికి అప్పుడు తగిన విధంగా ప్రాధాన్యం ఇస్తూనే ఉంది. మైనార్టీల భద్రతకు, బతుకు భరోసాకు, వారి ప్రోత్సాహానికి కూటమి ప్రభుత్వం పూర్తి హామీ ఉంటుంది. ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వంలో 50 ఏళ్లకు పింఛను అందిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈద్గాలకు, ఖబరిస్థాన్ లకు స్థలాల కేటాయిస్తాం. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణం, నూర్ భాషా కార్పొరేషన్ ఏటా రూ.100 కేటాయింపు ఉంటుంది. దుల్హాన్ పథకంలో రూ.లక్ష ప్రోత్సాహకం అందించి, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు అందజేస్తాం.

## జగన్ మాటలకు విశ్వసనీయత లేదు

ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అంటూ జగన్ కొత్త రాగం పాడుతున్నాడు. గత ఎన్నికల్లో అధికారంలోకి రాగానే



సీపీఎస్ రద్దు చేస్తానని మోసం చేసిన వ్యక్తి జగన్. మద్యపాన నిషేధం చేస్తేనే ఓటు అడుగుతానని నమ్మబలికిన వ్యక్తి జగన్. కరెంటు ఛార్జీలు పూర్తిగా తగ్గించేస్తానని చెప్పి నిలువునా ముంచేసిన వ్యక్తి జగన్. అసలు అలాంటి వ్యక్తి చెప్పే మాటలు నమ్మగలమా..? అతడి మాటలకు విశ్వసనీయత ఉంటుందా..? మైనార్టీలు ఆలోచించాలి. నాలుగు శాతం రిజర్వేషన్ అంశాన్ని జగన్ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే తెరపైకి తెచ్చాడు తప్పితే, మరేమీ కాదు.

కాపు రిజర్వేషన్లను సైతం రాష్ట్రంలో 1950 తర్వాత తీసేశారు. వారు కూడా రిజర్వేషన్లు కోరుతున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుండాలంటే మొదట వారికి ఉపాధి చూపిం చాలి. అసలు ఉపాధి, ఉద్యోగాలు తీయని జగన్ రిజర్వేషన్ కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉంది. వాలంటీర్లు ఉద్యోగం ఇస్తున్నానని జగన్ చెబుతున్నాడు. రూ.5 వేలతో కుటుంబాలను నెట్టుకురావడం సాధ్యమేనా..? దీన్ని యువత ఆలోచించాలి.

## నేరస్తులను వైసీపీ ప్రోత్సహిస్తోంది

విజయవాడ దుర్గమ్మ రథం వెండి సింహాలు పోతే ఈ వైసీపీ ప్రభుత్వానికి పట్టదు. కాల్ మనీలో అరెస్టు అయిన వారిని దుర్గగుడి పదవుల్లో నియమిస్తుంది. ఓ వైపు కంటికి దెబ్బ తగిలితే మరోవైపు ప్లాస్టర్ వేసుకునే నాయకులను ప్రోత్సాహం ఇస్తుంది. అదేం గులకరాయో తెలీదు కాని ముఖ్యమంత్రికి తగిలిన తర్వాత 360 డిగ్రీల్లో అక్కడున్న మరో నాయకుడికి బలంగా తగిలింది. పాపం దానికి అస్కార్ లెవెల్ యాక్టింగు, పెద్ద బ్యాండేజీ వేసుకొని ఎన్నికల్లో సింపతీ డ్రామాలు వేస్తారు. అంతటి పెర్ఫార్మెన్స్ నాకు రాదు.

విజయవాడ వన్ టౌన్‌లో భయంకరమైన డ్రైనేజీ దుర్గంధం వెదజల్లుతోంది. ప్రతి రోజూ ఇక్కడ ఉండేవారు ఎలా బతుకుతున్నారా అనిపిస్తుంది. డ్రైనేజీ సమస్యను కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో తీరుస్తాం. కొండలపై బతుకుతున్న వారికి ప్రత్యేక ఆరోగ్య సమస్య నా దృష్టికి వచ్చింది. పక్షవాతం విపరీతంగా వస్తోంది. ఇది కూడా ఉద్దానం లాంటి సమస్యే. దీనిపై దృష్టి పెడతాం. సమగ్ర అధ్యయనం చేసి, కొండలపై ఉండే పేదలకు తగిన ఆరోగ్య భరోసా ఇస్తాం. . ఓటు బాధ్యతతో వేయండి. ఈ సారి మీ భవిష్యత్తును ఆలోచించి వేయండి. నాకు ఖుషి లాంటి పది హిట్లు వచ్చినా ఆనందం లేదు. ప్రజల కోసం తిరుగుతుంటే ఎంతో ఆనందంగా ఉంది. మీ కోసం బలంగా నిలబడతాను.





## జనసేన నాయకులకు జనసైనికులే బలం

రాష్ట్రంలో గూండాల పాలన నుంచి రక్షించాలని, అచారక పాలన నుంచి విముక్తి ఇవ్వాలని, బూతులు మాట్లాడేవారి నుంచి ఆడబిడ్డలను బయటపడేయాలని బీజేపీ అగ్రనాయ కత్వాన్ని కోరాను. పెద్దలను కలిసినప్పుడల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజల కష్టాలు, నష్టాలను చెప్పాను. చివరికి బీజేపీ నాయకత్వం కూటమిలో చేరేందుకు ముందుకు వచ్చింది. అలాంటి సమయంలో వారు కోరింది ఒక్కటే. అమరావతి రాజధాని ప్రాంతంలో బీజేపీ ప్రాతినిధ్యం ఉండాలని, బలమైన గొంతు వినిపించేవారు కావాలని చెప్పారు. దీంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని వారు కావాలని కోరారు. దీంతోనే ఈ సీటును సుజనా చౌదరికి కేటాయించాం. కూటమి ప్రభుత్వంలో ఎవరికి సీటు ఇచ్చినా అంతే క్రమశిక్షణగా పనిచేస్తున్నాం.

## వంగవీటి రంగా ఆశయాలు చట్టసభల్లో వినిపించాలి

నాకెంతో అభిమాన నాయకులు వంగవీటి మోహన రంగా పేరు ప్రస్తావించకుండా విజయవాడ రాజకీయాలు ఉండవు. రంగా ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే నాయకుడు వంగవీటి రాధా . ఆయనెందుకో ఈ మధ్య రాజకీయాల మీద అలిగారు. రాధాని ఎన్నోసార్లు రాజకీయంగా యాక్టివ్ కావాలని, క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని అడిగాను. రంగా ఆశయ సాధనకు, ఆయన ఆలోచనలను విజయవాడ ప్రజలకు పంచాలని కోరాను. ఇక్కడి రాజకీయాలకు అవసరం అని చెప్పాను.

అయితే అప్పుడు నిశ్శబ్దంగా ఉన్న రాధా కీలక సమయంలో జూలు విదిల్చి, కూటమి కోసం బలంగా పనిచేయడం ఆనందం నింపింది. వైసీపీలో ఆత్మ గౌరవం తాకట్టు పెట్టలేక వైసీపీ నుంచి బయటకు వచ్చిన రాధా గొంతు మళ్లీ చట్టసభల్లో వినిపించాలని కోరుకుంటున్నాను. వంగవీటి రంగా స్ఫూర్తి, ఆశయాలను బలంగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నాను.

కూటమి నుంచి విజయవాడ ఎంపీగా బరిలో ఉన్న కేశినేని చిన్ని కి సైకిల్ గుర్తుపై, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుజనా చౌదరి కి కమలం పువ్వు గుర్తుపై, విజయవాడ తూర్పు నుంచి పోటీ చేస్తున్న గద్దె రామ్మోహన్‌కి సైకిల్ గుర్తుపై, విజయవాడ మధ్య నియోజక వర్గం నుంచి పోటీలో ఉన్న బొండా ఉమా కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి" అని కోరారు.

ఈ సభలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, టీడీపీ నాయకులు జలీల్ ఖాన్, బేగ్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144